RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 290 బుధవారం 21 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కేసీఆర్‌తో హరీశ్ సమావేశం




- కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత
- కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కొనసాగుతున్న విచారణ

## పెద్దల చట్టం ధరణి పేదల చట్టం భూ భారతి

- భూ భారతీ ద్వారా పేదల చట్టం తెచ్చి దేశానికి ఆదర్శం
- 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూభారతి చట్టం
- పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం




గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పెద్దల చట్టంగా పని చేసిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భూ భారతీ ద్వారా పేదల చట్టం తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పైలట్ ప్రాజెక్టులో భాగంగా భూ భారతి చట్టం- 2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి పొంగులేటి రాష్ట్ర ఐటి

- మిగతా 2 లో

## ఇంటర్నెట్‌లో ఓ రేంజిలో ట్రెండింగ్ అవుతున్న 'తెలంగాణ'



- హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీల సందడి
- నగరానికి వెల్లువెత్తుతున్న అంతర్జాతీయ గుర్తింపు
- సోషల్ మీడియాలో లక్షల వ్యూస్, హ్యాష్‌ట్యాగ్‌ల హోరు
- తెలంగాణ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్న సుందరీమణులు
- మునుపెన్నడూ లేని విధంగా పోటీలకు విశేష స్పందన

తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఇంటర్నెట్ లో టాప్ లెవల్లో ట్రెండింగ్ అవుతోంది. అందుకు కారణం అందాల పోటీలే. హైదరాబాద్ నగరం ఇప్పుడు అంతర్జాతీయ అందాల పోటీలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రతిష్ఠాత్మకమైన 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తుండటంతో, భాగ్యనగరానికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం లభిస్తోంది. ఈ పోటీల కారణంగా హైదరాబాద్ పేరు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. వివిధ దేశాలకు చెందిన అందాల రాణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వారు తమ అనుభవాలను, హైదరాబాద్ నగర సౌందర్యాన్ని, ఇక్కడి విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.

- మిగతా 2 లో

## తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్

- 300కి.మీ వంతెన పూర్తి కేంద్రమంత్రి ట్వీట్
- అహ్మదాబాద్- ముంబయి బుల్లెట్ ట్రైన్ పనుల్లో కీలక ఘట్టం
- వీడియో షేర్ చేసిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- 3గంటల్లోనేఅహ్మదాబాద్ టు ముంబయి
- ప్రాజెక్ట్ విలువ రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా



దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు అహ్మదాబాద్-ముంబయి మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 300 కిలోమీటర్ల రైల్వే వంతెన (వియాడక్ట్) పూర్తయిందని కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ మేరకు ఫుల్ స్పాన్ లాంచింగ్ మెథడ్ (ఎఫ్ఎస్ఎల్ఎం) ద్వారా నిర్మిస్తున్న సూపర్ స్ట్రక్చర్ వీడియోను 'ఎక్స్' వేదికగా వీడియో షేర్ చేశారు.

### 508 కి.మీల కారిడార్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు అహ్మదాబాద్- ముంబయిది. ఈ రైలు కారిడార్ పొడవు 508 కి.మీలు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా 300 కి.మీ వంతెన పూర్తయ్యిందని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలిపింది. 300 కి.మీల సూపర్ స్ట్రక్చర్ లో 257.4 కి.మీలు ఫుల్ స్పాన్ లాంచింగ్ మెథడ్ ద్వారా నిర్మించామని పేర్కొంది. వీటిలో 14 నది వంతెనలు, 37.8 కి.మీలు స్పాన్ బై స్పాన్, 0.9 కి.మీల స్టీల్ వంతెనలు , 1.2 కి.మీల పీఎస్ సీ వంతెనలు ఉన్నాయని స్పష్టం చేసింది.

### ప్రాజెక్ట్ అంచనా ఎంతంటే?

ఈ ప్రాజెక్ట్ విలువ రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో

- మిగతా 2 లో

## 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్'



- ఆరోగ్యకర ప్రపంచం కోసం 3 సూత్రాలు
- ప్రపంచ ఆరోగ్య సభలో వర్చువల్‌గా ప్రసంగం
- ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని వెల్లడి
- 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా భారత ప్రధాని ప్రసంగం

'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' అనే ఉమ్మడి భావనతో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన కోసం మూడు సూత్రాలను పాటించాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఐక్య (సమ్మిళిత) భావన, సమగ్ర దృష్టి, సహకార భావంతో ప్రపంచ దేశాలు ముందుకు సాగితే ఆరోగ్యకరమైన ప్రపంచం సాకారం అవుతుందని మోదీ చెప్పారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా భారత ప్రధాని ప్రసంగించారు.భారత్‌లో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సమ్మిళిత భావనకు గొప్ప నిదర్శనంగా మోదీ అభివర్ణించారు. అది ప్రపంచంలోనే

- మిగతా 2 లో

## ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు

- సమావేశంలో కీలక నిర్ణయాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఏపీ కేబినెట్ సమావేశం
- పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం ఏపీఐఐసీకి భూ కేటాయింపు
- రూ.30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్




ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఏపీఐఐసీకి ఉచితంగా 615 ఎకరాల భూ కేటాయింపునకు కేబినెట్ లో నిర్ణయించారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం ఏపీఐఐసీకి భూ కేటాయింపు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

ఏపీ కేబినెట్ పలు నిర్ణయాలు..

సత్యసాయి జిల్లా తాడిమర్రిలో ఆదాని పవర్ కు 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టుకు భూ కేటాయింపు.

కడప జిల్లాలోని కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు అదానీ పవర్ కు భూ కేటాయింపు. ఎకరాకు రూ.

- మిగతా 2 లో

## లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు




- రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై హోంమంత్రి అనిత సమీక్ష
- అధికార యంత్రాంగానికి సూచనలు జారీ
- ఎప్పటికప్పుడు ఆయా ప్రాంత ప్రజల మొబైళ్లకు సందేశాలు
- మంత్రి అనిత ఆదేశాలు

## రేషన్ విధానంలో కీలక మార్పు

- ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ విధానం రద్దు
- జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా
- 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు మాత్రం ఇంటికే సరుకులు
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29 వేల చౌక దుకాణాల ద్వారా బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ



ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. జూన్ 1 నుంచి చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) ద్వారానే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అయితే, 65 ఏళ్ళ పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రం గతంలో మాదిరిగానే ఇంటికే నేరుగా సరుకులు అందజేస్తామని ఆయన తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం, కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# రేషన్ విధానంలో కీలక మార్పు

మొదటిపేజీ తరువాయి



మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరాలు వెల్లడించారు.గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29 వేల చౌక దుకాణాల ద్వారా బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ సమర్ధవంతంగా జరిగేదని మంత్రి గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (ఎండీయూ) పేరిట ఈ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. "9,260 మొబైల్ వాహనాల కోసం అనవసరంగా రూ.1860 కోట్లు వృధా చేశారు. ఈ విధానం వల్ల లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా దాదాపు 30 శాతం మందికి రేషన్ అందడం లేదని మా దృష్టికి వచ్చింది" అని నాదెండ్ల మనోహర్ వివరించారు.రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చిన తర్వాత జవాబుదారీతనం లోపించిందని, సరుకులు ఎటు వెళుతున్నాయో కూడా తెలియని దుస్థితి ఏర్పడిందని మంత్రి విమర్శించారు. ఈ వాహనాల ఆపరేటర్లపై వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, బియ్యం అక్రమ రవాణా కోసం ఏకంగా ఒక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారని ఆయన ఆరోపించారు."రాష్ట్రంలో 29 వేల రేషన్ దుకాణాలు ఉంటే, కేవలం 9 వేల వాహనాలు ఎలా సరిపోతాయి? దొంగ లెక్కలు చూపించి పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్కదారి పట్టించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27 వేల చొప్పున పౌరసరఫరాల శాఖ చెల్లిస్తూ వచ్చింది. ఇన్ని లోపాలను గుర్తించి, అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ ఎండీయూ వాహనాల విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయించాం," అని ఆయన తెలిపారు.కొత్త విధానం ప్రకారం, ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, జూన్ 1 నుంచి రేషన్ పంపిణీ కేవలం ఈ దుకాణాల ద్వారానే జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 9,260 వాహనాలను ఆయా లబ్ధిదారులకు ఉచితంగా బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో ప్రజాధనం ఆదా అవ్వడమే కాకుండా, పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి



నిర్మిస్తున్నాయి. కేంద్రం నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కి రూ.లక్ష కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. గుజరాత్, మహారాష్ట్ర చెరో రూ.5000 కోట్లు చెల్లించాలి. ఈ ప్రాజెక్ట్ 2028 నాటికి పూర్తవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఓ కార్యక్రమంలో చెప్పారు.

**3గంటల్లోనే అహ్మదాబాద్ టు ముంబయి**

ఒకసారి బుల్లెట్ రైలు సేవలు అందుబాటులోకి వచ్చాక అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం 2.58 గంటల్లో వెళ్లిపోవచ్చు. గుజరాత్ లో మొత్తం 8, మహారాష్ట్రలో 4 స్టేషన్లు ఉన్నాయి. బుల్లెట్ ట్రైన్ రాకపోకలు సాగించే ముంబయి స్టేషన్ పూర్తిగా అండర్ గ్రౌండ్?లో ఉంటుంది. థాణె, విరార్, బోయిసర్, వాపి, బిలిమోరా, సూరత్, భరుచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి స్టేషన్లు సాధారణంగా ఉంటాయి.బుల్లెట్ ట్రైన్ తొలి ట్రయల్స్?ను 2026లో చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ట్రయల్ రన్‌లో భాగంగా గంటకు 350 కి.మీ. వేగంతో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెడుతుందని, ఇది విమానం టేకాఫ్ అయ్యే వేగంతో సమానమని సమాచారం. అయితే, ప్రజలకు అందుబాటులోకి వచ్చాక గరిష్ఠంగా 320 కి.మీల వేగంతో నడపనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇంటర్నెట్‌లో ఓ రేంజిలో ట్రెండింగ్ అవుతున్న 'తెలంగాణ'

మొదటిపేజీ తరువాయి



దీంతో వారి పోస్టులకు లక్షలాది వ్యూస్ వస్తుండగా, వేల సంఖ్యలో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన మిస్ వరల్డ్ పోటీలతో పోలిస్తే, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌కు వస్తున్న స్పందన అపూర్వమని, సోషల్ మీడియా పోస్టుల ద్వారా వెల్లడవుతోంది.సాధారణంగా మిస్ వరల్డ్ పోటీలు ఎక్కడ జరిగినా వాటికి ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రచారం లభిస్తుంది. అదొక అంతర్జాతీయ వేడుక కాబట్టి స్పందన కూడా అదే స్థాయిలో ఉంటుంది. అయితే, ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ 72వ ఎడిషన్‌కు గతంలో ఎన్నడూ లేనంతగా ఆన్‌లైన్‌లో స్పందన వస్తుండటం విశేషం. దీనికి తోడు, ఈ అందాల తారలు ప్రతీరోజూ తెలంగాణలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తున్నారు. వారి పర్యటనల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చూడచక్కని ప్రాంతాల గురించి కూడా ప్రపంచానికి తెలుస్తోంది. ఇది హైదరాబాద్ నగరానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది.

# 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్'

మొదటిపేజీ తరువాయి



అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని, దాని ద్వారా భారత్‌లో 58 కోట్ల మందికి ఉచిత చికిత్సను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని ఇటీవలే 70 ఏళ్లకుపైబడిన భారతీయులకూ విస్తరించామని మోదీ చెప్పారు. 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్‌తో ఈ సంవత్సరం జూన్ 21న భారత్‌లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచానికి యోగాను అందించిన భారతదేశం నుంచి ఈ ఆహ్వానాన్ని అందుకోవాలని కోరారు.

**గ్లోబల్ సౌత్ దేశాలకు అండగా నిలుస్తాం**

"భారతదేశం అందిపుచ్చుకున్న చాలా సాంకేతికతలను గ్లోబల్ సౌత్ దేశాలతో పంచుకోవడానికి మేం సిద్ధం. వారికి అండగా నిలుస్తాం. ఆయా దేశాల్లో ఉన్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయం చేస్తాం. ఆరోగ్య రంగంలో భారత్ తీసుకొచ్చిన డిజిటలైజేషన్ విధానాలు, సాంకేతికతల వల్ల ప్రభుత్వ ఖర్చులు చాలావరకు తగ్గాయి. ఆరోగ్య అంశాల్లో ఏ దేశమూ వెనుకబడిపోకుండా చూసుకుందాం" అని మోదీ ఈసందర్భంగా పేర్కొన్నారు.

**ఐఎన్‌బీతో ఒప్పందం- మోదీ అభినందనలు**

భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ప్రపంచదేశాలు సహకారంతో ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)కు చెందిన ఇంటర్ గవర్న్‌మెంటల్ నెగోషియేటింగ్ బాడీ (ఐఎన్‌బీ)తో ఒప్పందంపై జరిగిన చర్చలు సక్సెస్ అయ్యాయి. ఇది గొప్ప విషయం. ఇందుకుగానూ డబ్ల్యూహెచ్ఓ, దాని సభ్య దేశాలను అభినందనలు అని మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భూగ్రహాన్ని నిర్మిస్తూనే, భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను సహకారంతో ఎదుర్కొనే విషయంలో ప్రపంచదేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ఒప్పందమే నిదర్శనమన్నారు.

**భారత్ హెల్త్ నెట్‌వర్క్ గురించి వివరించిన మోదీ**

"క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వాటిని నిర్ధారించే ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల పెద్ద నెట్‌వర్క్ భారత్‌లో ఉంది. వేలాది మంది ప్రభుత్వ ఫార్మసిస్ట్‌లు మార్కెట్ కంటే చాలా తక్కువ ధరకే అధిక నాణ్యత కలిగిన మందులను అందిస్తున్నారు" అని భారత ప్రధాని తెలిపారు. "దేశంలో జరిగే అన్ని రకాల వ్యాక్సినేషన్లను ట్రాక్ చేయడానికి వీలుగా భారతదేశానికి ఒక డిజిటల్ వేదిక ఉంది. దాని ద్వారా మేం గర్భిణులు, పిల్లల టీకా కార్యక్రమాన్ని సులభంగా మానిటర్ చేస్తాం. టెలీ మెడిసిన్ అనేది ప్రతీ ఒక్కరిని వైద్యులకు చేరువ చేసింది. భారత్‌లో ప్రారంభించిన ఉచిత టెలీ మెడిసిన్ సేవను ఇప్పటివరకు 34కోట్ల మందికిపైగా వినియోగించారు. దేశ ప్రజల ఆరోగ్య, బీమా రికార్డులను మేం డిజిటలైజ్ చేశాం" అని మోదీ వివరించారు.

**వేద శ్లోకంతో ప్రసంగం ముగింపు**

సర్వే భవంతు సుఖిన.. సర్వే సంతు నిరామయ.. సర్వే భద్రాణి పస్యంతు మా క్శ్చిత్ దుఖ్‌భాగ్ భవంతే అనే వేద శ్లోకాన్ని చదివి తన ప్రసంగాన్ని మోదీ ముగించారు. అందరూ సంతోషంగా ఉండాలి. అందరి ఆరోగ్య సమస్యలూ పరిష్కారం కావాలి. అందరికీ సన్మార్గమే కనిపించాలి. ఎవ్వరూ బాధల్లో మిగిలిపోకూడదు అనేది ఆ శ్లోకం సారాంశం.

# లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఏలూరు, రేపల్లె, పొన్నూరు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న కారణంగా అధికార యంత్రాంగానికి సూచనలు జారీ చేశారు. జలమయమైన లోతట్టు ప్రాంతాల వారికి ఏ కష్టం రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కర్నూలు జిల్లాలో తుంగభద్ర, వేదావతి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడి ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే 2 రోజులూ ఉత్తరాంధ్ర, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విపత్తు, విద్యుత్, రోడ్లు, భవనాల శాఖల జిల్లాల అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ సంసిద్ధంగా ఉండాలన్నారు పిడుగులు, ఉరుములు,వరదలు, ఈదురుగాలుల వంటి



సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయా ప్రాంత ప్రజల మొబైళ్లకు సందేశాలు పంపాలన్నారు. ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని సూచించారు.

**పిడుగులను గుర్తించండిలా- మెరుపుల వేళ ఈ మెలుకువలు తప్పనిసరి!**

గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ సరఫరా ముందుగానే నిలిపివేయడంపై దృష్టి పెట్టాలన్నారు. మరోవైపు చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలన్నారు. నైరుతి రుతుపవనాలపై భారత వాతవరణ శాఖ (ఐఎండీ) కీలక అప్?డేట్? ఇచ్చింది. మరో 4,5 రోజుల్లో కేరళను తాకనున్నాయని ఐఎండీ వెల్లడించింది.

# కేసీఆర్‌తో హరీశ్ సమావేశం



కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ భేటీ సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగింది. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాల్సి ఉండటంతో, ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కూడా కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగాయి. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణ తీసుకోనుంది.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, డిజైన్, నాణ్యత నియంత్రణ, చెల్లింపులు, అకౌంట్స్ వంటి అంశాలపై దృష్టి సారించింది. నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు సహా పలువురిని ఇదివరకే విచారించి, వారి నుంచి వివరాలు సేకరించింది.

# ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు



5 లక్షల చొప్పున భూ కేటాయింపునకు కేబినెట్ నిర్ణయం.

2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామక నిర్ణయానికి ర్యాటిఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం.

హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏపీకి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

ఏపీలోని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీసెంటర్ల ఏర్పాటుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకీ అనుమతి.

అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

ఎండీయూ వాహనాలను రద్దు చేసి.. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, ఇతర సరుకులు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్ లో చర్చ.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సిటీసైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయించేలా జీఓఎం చేసిన సిఫార్సుకు కేబినెట్ అమోదం.

ఏపీ లెదర్ ఫుట్ వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం.

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు సంబంధించిన పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం.

రూ.30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్

# పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి

పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండేలా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి మూడేళ్లు గడిచినా రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని జూన్ 2 నాటికి నియమిస్తామని తెలిపారు. భూ సరిహద్దులతోపాటు- భూమి కొలతలు పూర్తిగా ఉండేలా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామన్నారు.ఐటీ- పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ొ% గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఎస్సారెస్పీ డీ- 83, డీ- 86 కాల్వల కింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు- వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు -టె-ండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎలిగేడు మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సరస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ నేతృత్వంలో 2 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో భూ సమస్యలపై ఇప్పటి వరకు 11 గ్రామాలలో దాదాపు 1000 దరఖాస్తులు స్వీకరించి 132 దరఖాస్తులు పరిష్కరించామన్నారు.ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ%ొ% గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని, నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ%ొ% మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారని తెలిపారు. రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు- చేయాలని, నగరానికి అదనంగా మరో తహసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకులు సమస్య పరిష్కారం చేయాలని, జెన్కో సింగరేణి తరపున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని , మరో 17 వేల పట్టాలు పండింగ్ లో ఉన్నాయని , వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ- చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్‌లు సంజీవ్, తిరుపతి రెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్థి పలకాలి

**వామపక్ష, బహుజన కార్మిక సంఘాల డిమాండ్.**
**రాష్ట్ర లేబర్ కమీషనర్ అంజయ్య భవన్ ముందు జరిపిన ధర్నా.**
**సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంయుక్త కార్మిక కమీషనర్ ఆర్. చంద్రశేఖరంకు సమర్పించిన కార్మిక సంఘాల నేతలు**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర లేబర్ కార్యాలయం, అంజయ్య భవనం ముందు బహుజన, వామపక్ష కార్మిక సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు మంగళవారం రోజు పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యాక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. 2025, మే-20 న జరగాల్సిన సార్వత్రిక సమ్మె అనివార్యంగా జూలై-9 కి వాయిదా వేయడం వలన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు, ధర్నాలు, సమస్యలపై వినతి పత్రాలు అందజేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో బాగంగా మే-20, 2025 న ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు.కనీస వేతనం 30 వేలు, బీడి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు జీఎస్టీ మినహాయించి, జీవన భ్రుతిని చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంభందిత రాష్ట్ర లేబర్ కమీషన్ కార్యాలయంలో సంయుక్త కార్మిక లేబర్ కమీషనర్(హెడ్ క్వాటర్స్) ఆర్. చంద్రశేఖరంకు సమర్పించారు. వెంటనే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళుతామని చంద్రశేకరం తెలియజేశారు. ఈపై కార్యక్రమంలో టిబిఎన్‌సికెయు రాష్ట్ర నాయకుడు కల్లెపు చెంద్రశేఖర్ ప్రసాద్. ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, సేవా సంస్థ రేణుక, టి.యు.జే.ఏ.సి.తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, కె.హెచ్.పి.ఎస్. సుర్గు ప్రబాకర్, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, టి.బి.వై.జి.యు. కనకం ఆంజినేయులు, పి.యు.కె.యు. ఏ.యాదగిరి తధితర కార్మిక, ప్రజా సంఘాలకు చెందిన నేతలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# దళిత ఎంపీ అవమానం పై స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

**శ్రీధర్ బాబును మంత్రి వర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలి**
**48 గంటల లో అధికారులపై చర్యలు చేపట్టాలి**
**ప్రోటోకాల్ పాటించలేదని ప్రశ్నించిన దళిత యువకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు**
**ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి, ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో**
**ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా ఆందోళన**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ మే 20 :** దళిత ఎంపీ అవమానం పై సీఎం తో పాటు అధికారులు స్పందించకపోతే ,ఆందోళనలు ఉధృతం చేస్తామని మాల సంఘాల జేఏసీ హెచ్చరించింది. మంగళవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీ వంశీకృష్ణ ను అవమానించేలా వ్యవహరించిన మంత్రి శ్రీధర్ బాబు మంత్రి వర్గం నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద సరస్వతి నది పుష్కరాల లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ప్రోటోకాల్ పాటించకుండా వివక్ష చూపారని,ఐకాస ఛైర్మన్ చెన్నయ్య, అల్ ఇండియా షెడ్యుల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాజ్ ఉస్తాద్, జంగా శ్రీనివాస్, మండిపడ్డారు. స్థానిక ఎంపీ అధికార పార్టీ, అయినా.. ప్రోటోకాల్ పాటించకుండా , ఇదేమిటని ప్రశ్నించిన దళిత కార్యకర్తలను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. పుష్కరాల్లో దళిత ఎంపీని కావాలనే అవమానించేలా చేశారని ఆరోపించారు. చివరకు ఫ్లెక్సీ లలో ఎంపీ ఫొటో లేకుండా చేశారని,కార్యకర్తలు నిరసన తెలుపు తుంటే వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణమే ముఖ్యమంత్రితో పాటు అధికారులు 48గంటల లో స్పందించాలని... లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

# సీతారామ చంద్ర సహిత, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం వాగునూతి గ్రామంలో సీతారామచంద్ర మూర్తి సహిత, ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభం, నాభి శిలా విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవం మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు మాట్లాడుతూ ఇదే స్థానంలో పురాతన హనుమాన్ దేవాలయం ఉండేదని అదే స్థలంలో నూతన ఆలయం నిర్మాణం చేపట్టామని తెలిపారు. మూడురోజులగా కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా ఈ రోజు మహాయజ్ఞం నిర్వహించమన్నారు. బుధవారం రోజున స్వామి వారి యొక్క యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొని సీతారామచంద్రుల, ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని, అలాగే భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని కోరడం జరుగుతుందని అన్నారు, ఈ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పురోహితులు రాళ్ల బండి వెంకటేశ్వర శర్మ, హనుమాన్ స్వాములు,ఆర్గనైజర్ టీం సభ్యులు, మహిళలు, చిన్నారులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2 .50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

**రైతులు ఖాతాలలో రూ .500 కోట్లు జమ**
**ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో గా రైతు ఖాతాలో డబ్బులు జమ**
**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.**
**కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 20 :** జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు.మంగళవారం కలెక్టర్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి వలిగొండ మండలం లో పర్యటించారు. ఇప్పటివరకు రైతుల ఖాతాలలో రూ. 500 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెలువర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించారు. అంతేకాకుండా హమాలీల కొరత లేకుండా సంఖ్య పెంచుతూ ,లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో జిల్లాలోని 35 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లలను వేగవంతం చేశారు.రైతులు అధైర్యపడవద్దని అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని, చివరి ధాన్యం గింజ కొనుగోలు వరకు నిర్విరామంగా కృషి చేస్తామని రైతులకు ధైర్యం చెప్పారు.కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసి జైలు కెళ్లిన బేర మంగ

**అనాధలైన పిల్లల ను ప్రభుత్వం ఆదుకోవాలి**
**బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు కొడారివెంకటేష్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 20 :** కట్టుకున్న భర్తను హత్య చేసి, జైలు పాలైన బేర మంగా పిల్లలు అనాధలు గా మారడంతో , ప్రభుత్వం ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు కొడారి వెంకటేష్ కోరారు.అనాధ లైన ఆడ పిల్లలు బిక్కు బిక్కు మంటూ విలపిస్తున్న తీరు చూపరుల హృదయాలను కలిసి వేసింది అని తెలిపారు. వివరాల్లోకి వెళితే ఓ కన్నతల్లి స్వార్థంతో, శారీరక సుఖం కోసం తన ప్రియుడితో కల్సి కట్టుకున్న భర్తను హత్యచేసి జైలు పాలైన సంఘటనలో అనాధ లైన ఇద్దరు ఆడ పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని , మంగళవారం ఆడ పిల్లలను కలిసి వారికి అండగా ఉంటామని కొడారి వెంకటేష్ మనోధైర్యం కల్పించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్న గూడెంలో బేర సురేష్ తన భార్య మంగ, పిల్లలు అక్షర (12), లాస్య (3) లతో కలిసి జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా మంగ, ఆటో డ్రైవర్ స్వామి తో వివాహేతర సంబంధం పెట్టుకొని ,భర్త సురేష్ ను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తుండడంతో ఇది మంచి పద్దతి కాదని మంగను భర్త సురేష్ . మందలించాడు. ప్రియుడు స్వామితో కలిసి ఈనెల 14 న హత్యచేసి, వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కాలువలో మృతదేహాన్ని పారవేయడంతో . వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ,నిందితులైన బేర మంగ, ప్రియుడు పల్లెర్ల స్వామి లను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ సంఘటనలో అనాధలైన ఇద్దరు ఆడ పిల్లలు అక్షర, లాస్య లను జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకొని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ కోరారు.

# రేపు సురేంద్రపురి లో సువర్చల పంచముఖి హనుమంతుని కళ్యాణం

**22వ వార్షికోత్సవం హనుమాన్ జయంతి**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 20 :** సువర్చల పంచముఖ హనుమంతుని కళ్యాణం మే 22 న నిర్వహించనున్నట్లు, సురేంద్రపురి దేవస్థాన పరిపాలన విభాగ మేనేజర్ లు అనుమోల్ నరసింహారావు, తమ్మి రమేష్ లు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం, పంచముఖ హనుమదీశ్వర దేవస్థానంలో 22 వ వార్షికోత్సవం తో పాటు గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి సమీపంలో భువనగిరి జిల్లా కేంద్రమైన మండలంలో ఎంతో ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన దేవస్థానం. ముఖ్యంగా హనుమంతుడికి పంచముఖ హనుమదీశ్వర దేవస్థానాల లో కళ్యాణాలు జరుగుతాయని వివరించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకు విశేష పూజా కార్యక్రమాలు జరుప తలపెట్టినట్లు తెలిపారు. హోమము ఇతర పూజలతో పాటు మండలం ( 41) రోజులు హనుమాన్ మాల దీక్ష చేపట్టిన వారు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవస్థానంలో దీక్ష విరమణ కార్యక్రమం జరగనుంది అన్నారు. వేకువ జామున పారాయణం విశేష పూజలతో పాటు, ఆకు పూజ నిర్వహించనున్నట్లు అని చెప్పారు. వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మధ్యాహ్నం నుంచి నిర్విరామంగా జరగనుందని ప్రకటించారు.

# అనాధ బాలికలకు పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాలు

**జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 20 :** అనాధ బాలికలకు పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాల కు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా ,అనాధ, పాక్షిక అనాధ, నిరుపేద, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన అక్రమ రవాణా కు , బాధిత బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది అన్నారు. హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ ల కై దరఖాస్తులను ఆహ్వానిస్తోంది అని వివరించారు.2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల బాలికలు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు కులం ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్ తో రెండు పాస్ ఫోటో సైజు ఫోటోలతో ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు భువనగిరి జిల్లా లోని బాల రక్షా భవన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఓల్డ్ మున్సిపల్ కాంప్లెక్స్, ఓల్డ్ బస్టాండ్, సెల్ ఫోన్ నెంబర్లు 9573727033, 9701182 198 లకు సంప్రదించవలెనని కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన




**నర్సంపేట తెలంగాణ సేన :** కేంద్రంలోని బిజెపి మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని, ఈరోజు జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 వ తేదీకి వాయిదా పడినందున ఈరోజు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరయ్య, ఎలకంటి కుమారస్వామి, ఏఐఎఫ్టియు న్యూ నర్సంపేట పట్టణ నాయకులు మంద మల్లయ్య, బొల్లిన రమేష్, సిఐటియు నాయకులు హనుమకొండ శ్రీధర్, బి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లానాయకులు గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, ఐఎఫ్టియు నాయకులు ఎల కంటి రాజేందర్, కుమార్ ఏఐటీయూసీ నాయకులు గుంపెల్లి మునీశ్వర్, అక్క పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు



**తెలంగాణ సేన న్యూస్ :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం, ఆలేరు నియోజకవర్గం శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో వైశాఖ మాసం రేణుక ఎల్లమ్మ తల్లికి జరిగిన ప్రత్యేక పూజలకు హాజరై, విజయవాడ కనకదుర్గమ్మ లడ్డు ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు మూల రమేష్, బుగ్గ ఉపేందర్, శ్రీశైలం, విజయ్ ఈరోజు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సారగండ్ల నరేష్, బండి హరి ప్రసాద్, తదితరులు పేర్కొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న నేతి శ్రీనివాస్ దంపతులు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులతో కలిసి మంగళవారం కాళేశ్వరం శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమం లో పుణ్య స్నానం చేసిన లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, పవిత్ర నది స్నానం చేయడం ఒక అపురూప ఘట్టం అని, పుష్కర సమయంలో నది స్నానం ఆచరించడం మహా పుణ్యం అని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

# పిల్లలపై పర్యవేక్షణ అవసరం సీఐ శ్రీకాంత్ రెడ్డి సూచన



**సికింద్రాబాద్,తెలంగాణ సేన న్యూస్ :** తుకారాం గెట్ సీఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావానికి లోను కాకుండా, పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులు సరైన పర్యవేక్షణ కల్పించాలంటూ తుకారాంగేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంపల్లి సత్యం గౌడ్,ప్రధాన కార్యదర్శి మున్నూరు చందు నేతృత్వంలో పలువురు జర్నలిస్టులు సీఐ శ్రీకాంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు , భాగ్య నగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోశాధికారి నర్సింగ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ నూతన తహసీల్దార్ కు సన్మానం




**ముధోల్:మే 20/తెలంగాణ సేనన్యూస్ :** ముధోల్:నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ తహశీల్దార్ గా శ్రీలత మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన తహశీల్దార్ శ్రీకాంత్ నర్సాపూర్ కు బదిలీ పై వెళ్లారు. దీంతో ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో పనిచేసిన తహశీల్దార్ శ్రీలత కు నిర్మల్ జిల్లా కు కేటాయించారు. బదిలీల్లో భాగంగా ముధోల్ కు వచ్చారు . బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీలతకు ముధోల్ ఆర్ఐ నారాయణ రావు పటేల్, ఆర్ఐ 2 సరస్వతి,మండల సర్వేయర్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ, వీఆర్ఏలు, కార్యాలయం సిబ్బంది పూల బోకెతో స్వాగతం పలికారు. ముధోల్ మండలంలోని నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కారాన్ని కృషి చేస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు.

# ఇక మా ఇల్లు ఇందిరమ్మ ఇల్లు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని మొండ్రాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి విడత లక్ష రూపాయలు తమ ఖాతాలో జమ కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బేస్ మెంట్ వరకు మొదటి దశ ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లక్ష రూపాయల నగదు చెక్కును మాకు అకౌంట్లోకి నేరుగా అందజేశారు ఇన్నాళ్లకు మా నిరుపేద ప్రజలను గుర్తించి ప్రతి ఇంటి పేదోడి కల అనే సంకల్పంతో మాకు అండగా ఉన్న ప్రజా ప్రభుత్వంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్ణగిరి లో ఘనంగా తీరు వీధి ఉత్సవ సేవ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 20 :** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి తిరువీధి ఉత్సవ సేవ ఘనంగా నిర్వహించారు మంగళవారం జగదేక సార్వభౌముడైన స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్త జనులు గోవింద నామ స్మరణ చేస్తుండగా ,మేల తాళ మృదంగం మంగళ వాయిద్య ధనుల మధ్య భక్తి గీతాలాపనలతో సాగింది. తిరు వీధి ఉత్సవ సేవ అనంతరం స్వామి వారిని దేదీప్యమానంగా వెలుగుతున్న, సహస్ర దీప కాంతుల మధ్య ఊయలలో ఆశీనులై ,భక్తులకు దర్శనమిచ్చారు. పండితులు వేద మంత్ర చరణముల తో స్వామిని అర్చించి ,మహా మంగళ హారతులు సమర్పించారు, భక్తులకు నయనానందకరంగా స్వామివారిని దర్శించుకున్నారు.

# సైకిల్ యాత్ర చేస్తున్న హనుమాన్ స్వాములకు ఘన స్వాగతం



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ నుండి కొండగట్టుకు సైకిల్ యాత్ర చేస్తున్న హనుమాన్ స్వాములు మంగళవారం గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ దేవాలయానికి చేరుకున్న సందర్భంగా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ హనుమాన్ అనుగ్రహంతో అందరూ బాగుండాలని లోక కల్యాణం కోసం హైదరాబాద్ నుండి కొండగట్టుకు సైకిల్ యాత్ర చేస్తున్న ఈ సి ఐ ఎల్ కు చెందిన రేణుకుంట బాలమహేష్ స్వామి, రఘునందన్ గురు స్వామి హైదరాబాద్ నుండి చాకిరిమెట్ల హనుమాన్ దేవాలయం మీదుగా గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి గజ్వేల్ హనుమాన్ స్వాములు, నల్లవాగు గడ్డ హనుమాన్ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు.

# తెలంగాణలో ప్రజలు వదిలేసి వెళ్లిపోయిన వేల కోట్ల విలువైన ఈ భూములు ఎవరికి చెందుతాయి ?



"తెలంగాణలో రూ.10 వేల కోట్లకు పైగా విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయి. వాటిపై అధికారులతో సమీక్షించాం. మార్చి 15లోగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు ఇవ్వాలని చెప్పాం" అంటూ కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.దీంతో ఇప్పుడు ఈ ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు తేల్చే పనిలో ఉన్నారు అధికారులు.ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీటిలో చాలావరకు అన్యాక్రాంతమైనట్లుగా అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు వాటిని తిరిగి తీసుకోవడం అధికారులకు సవాలుగా మారనుందనే చెప్పాలి."అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం, చాలా ప్రాంతాల్లో ఇవి ఆక్రమణకు గురైనట్లుగా తెలుస్తోంది. వాటిని ఏ విధంగా తిరిగి స్వాధీనం చేసుకోవాలనే విషయాన్ని ఆలోచిస్తాం. అవసరమైతే తిరిగి ప్రజలకే అందించేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది" అని చెప్పారు బండి సంజయ్.

**హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువ**

ఎనిమీ ప్రాపర్టీస్ తెలంగాణలో నాలుగు జిల్లాల్లో ఉన్నప్పటికీ హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువగా ఉన్నాయి.హైదరాబాద్ జిల్లా బాకారంలో 5,578 గజాలు, బహదూర్ పురాలోని రికాబ్ గంజ్‌లో 3,300 గజాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 40 ఎకరాలు, వికారాబాద్ జిల్లా అలంపల్లిలో 17.22 ఎకరాలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఎనిమీ ప్రాపర్టీలు రికార్డుల్లో ఉన్నట్లుగా చెబుతున్నప్పటికీ, ఏళ్ల తరబడిగా పట్టించుకోకపోవడంతో అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. "హైదరాబాద్ జిల్లా పరిధిలోని షేక్‌పేట మండలం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఓల్డ్ బోయిన్‌పల్లి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, శేరిలింగంపల్లి మండలం మియాపూర్, గండిపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయి.వాటిపై అజమాయిషీ లేకపోవడంతో ఆక్రమణలకు గురవుతూ వచ్చాయి. ఈ ప్రాంతాల్లో దాదాపు 1,500 ఎకరాల ఎనిమీ ప్రాపర్టీ భూముల లెక్క తేలాల్సి ఉంది" అని రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ రెవెన్యూ అధికారి ఒకరు బీబీసీకి చెప్పారు.ప్రస్తుతం ఈ భూములు ఎన్ని ఉన్నాయనేది పూర్తి వివరాలు తీసే పనిలో ఉన్నారు అధికారులు.

**ఏమిటీ ఎనిమీ ప్రాపర్టీ ?**

దేశంలో ఎనిమీ ప్రాపర్టీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 'ది ఎనిమీ ప్రాపర్టీ యాక్ట్ - 1968'ను తీసుకువచ్చింది. 1968 జులై 10 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.ఎనిమీ ప్రాపర్టీస్ చట్టం ప్రకారం, ఆస్తులకు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఫర్ ఇండియా (సెపీ) పర్యవేక్షణ ఉంటుంది. ఇది కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉంటుంది.రాష్ట్రాల్లో జిల్లాస్థాయిలో కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది.1962లో భారత్, చైనా మధ్య 1965, 1971లో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాలు జరిగాయి.ఈ యుద్ధాల తర్వాత కొందరు భారత్‌ను విడిచి చైనా, పాకిస్తాన్‌లకు వలస వెళ్లిపోయారు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో యుద్ధాల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు తమకు సంబంధించిన భూములు, స్థిరాస్తులను వదిలి వలస వెళ్లిపోయారు."1968లో వచ్చిన చట్టం మేరకు అలా వలస వెళ్లిపోయిన వారి భూములు, ఇతర స్థిరాస్తులు స్వాధీనం చేసుకుంటున్నట్లుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది" అని బీబీసీకి చెప్పారు మాజీ ఐఏఎస్ అధికారి సురేష్ పొద్దార్.ఈ ఆస్తుల ఆక్రమణలు, వివాదాలు రేగడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీంతో ఈ భూములకు ట్రస్టీగా సెపీ, యజమానిగా వేరే దేశానికి వలస వెళ్లిపోయిన వ్యక్తి ఉంటారని 2005లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.అయితే, కేంద్ర ప్రభుత్వం 2016లో ఎనిమీ ప్రాపర్టీస్ చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీని ప్రకారం ఎనిమీ ప్రాపర్టీకి యజమానిగా కేంద్ర ప్రభుత్వం ఉంటుంది.ఈ చట్ట సవరణ బిల్లును 2017 మార్చి 14న లోక్‌సభ ఆమోదించింది.అలాగే, ఈ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను అమ్ముకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.నగరాల్లోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీస్ ఉండటం కారణంగా మార్కెట్ విలువ వేల కోట్లకు చేరుకుంది. దీంతో ప్రైవేటు వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వం మధ్య వీటిపై కోర్టుల్లో వివాదాలు నడుస్తున్నాయి."రంగారెడ్డి జిల్లాలో చాలావరకు భూములు ఆక్రమణకు గురయ్యాయి. వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా కష్టంతో కూడుకున్నది" అని చెప్పారు సురేష్ పొద్దార్.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎనిమీ ప్రాపర్టీ విషయంలో లెక్కలు తేల్చుతుండటంతో, ముమ్మందు ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాల్సి ఉందన్నారు పొద్దార్.మార్చి 15లోగా ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు సమర్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించిన క్రమంలో అధికారుల సర్వే కీలకం కానుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో వందల కోట్ల విలువైన భూములకు సంబంధించి లెక్కలు తేలాల్సి ఉంది.

రూ.లక్ష కోట్ల ఎనిమీ ప్రాపర్టీస్

తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమీ ప్రాపర్టీస్ ఎన్ని ఉన్నాయనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై సర్వే జరుగుతున్నట్లు తెలిపారు."ఎనిమీ ప్రాపర్టీల విషయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉండేది. దీనివల్ల దశాబ్దాలుగా సరైన నిఘా లేకపోవడంతో ఆక్రమణకు గురయ్యాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆ లెక్కలు తీసే పనిలో ఉంది" అని ఆయన చెప్పారు.2017నాటికి దేశవ్యాప్తంగా 9500 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నట్లుగా ప్రభుత్వం గుర్తించిందని పీఆర్ఎస్ ఇండియా తన కథనంలో పేర్కొంది.ఇవి చాలావరకు పాకిస్తాన్‌కు వలస వెళ్లి, అక్కడ స్థిరపడిన వారివేనని ప్రభుత్వం చెబుతోంది. అప్పటికి ఈ ఆస్తుల విలువ రూ.1,04,339 కోట్లు ఉన్నట్లుగా పీఆర్ఎస్ ఇండియా కథనంలో ప్రస్తావించింది.

ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీల మధ్య తేడా ఏంటి?

ఎనిమీ ప్రాపర్టీలే కాదు, ఎవాక్యూ ప్రాపర్టీ పేరుతో కూడా భారత్‌లో ఆస్తులున్నాయి. ఇవి కూడా ఎక్కువగా హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నాయి.ఎవాక్యూ ప్రాపర్టీని కాందిశీకుల భూమి అని కూడా పిలుస్తారు.దేశ విభజన సమయంలో జరిగిన ఘర్షణల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు వారి భూములు, స్థిరాస్తులను వదిలి పాకిస్తాన్‌కు వలస వెళ్లారు.అలా వెళ్లిన వారి ఆస్తులను ఎవాక్యూ ప్రాపర్టీగా పిలుస్తారని సురేష్ పొద్దార్ చెప్పారు. ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీలు రెండూ వలస వెళ్లిపోయిన వారికి చెందిన భూములే అయినప్పటికీ, వారు వలస వెళ్లిన కాలం వేర్వేరు అని వివరించారు సురేష్ పొద్దార్.

# తెలంగాణలో పండే 'టమోటా మిర్చి' స్పెషాలిటీ



అది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం. పాలడుగుల రామయ్య అనే వ్యక్తి తన ఇంటి అరుగుపై కూర్చుని కొడుకు, కోడలు, ఇంజినీరింగ్ చదువుతున్న మనవడితో తమ కుటుంబ వ్యవసాయ నేపథ్యం గురించి మాట్లాడుతున్నారు. మూడు తరాల అనుభవాల ముచ్చట్లు అవి."మా తాత, నాన్న, నేను, ఆ తర్వాత నా కొడుకు వరకు ఇలాగే కొనసాగుతోంది. ఆ విత్తనాల మూలం ఎక్కడ? ఎలా, ఎప్పుడు అనే విషయాలేవీ మాకు తెలియదు" అన్నారు రామయ్య.దేశవాళీ రకం 'చపాట మిరప' పంట గురించి వారు మాట్లాడుతున్నారు. దీన్నే 'టమోటా మిర్చి' అని కూడా పిలుస్తారు. ఈ పండు మిరపకాయలు టమోటా ఆకారంలో ఉంటాయి.సాధారణ మిరప రకాలతో పోలిస్తే ఎక్కువ ఎరుపు, తక్కువ కారం చపాట మిర్చి ప్రత్యేకత. అంతేకాదు ఈ పంట తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాకే పరిమితమని ఇక్కడి అధికారులు చెబుతున్నారు.చపాట మిర్చికి జీఐ ట్యాగ్ (జియోగ్రాఫికల్ ఇండికేషన్) గుర్తింపు ప్రక్రియ చివరి దశలో ఉంది. ఇటీవల 'జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్'లో చపాట మిర్చి వివరాలు ప్రచురితం అయ్యాయి.ఏవైనా ఉత్పత్తులకు ప్రత్యేక లక్షణాలుంటే వాటి భౌగోళిక స్థానం, లక్షణాలను జీఐ ట్యాగ్ గుర్తిస్తుంది. దీనిద్వారా ఆ ఉత్పత్తిని ఇతరులు కాపీ చేయకుండా వాటి మేథోపరమైన హక్కులపై చట్టపరంగా రక్షణ లభిస్తుంది."జీఐ గుర్తింపు వస్తే ఖచ్చితంగా అది మాకు గర్వకారణం. ఎక్కడా లేనిది మా దగ్గరుందంటే గొప్పతనమే కదా!" అని అన్నారు లక్ష్మీప్రసాద్."చిన్నప్పుడు సెలవుల్లో మా పొలానికి వెళ్లేవాడిని. ఇతర రాష్ట్రాల మార్కెట్లకు ఎగుమతి చేసే మిరప బస్తాలను గుర్తుపట్టేలా వాటిపై మా తాతయ్య, నాన్న పేరు మార్కర్ పెన్‌తో రాయడం, బస్తాలు లెక్కపెట్టడం నాకింకా గుర్తుంది" అని ఆయన చెప్పారు.

**చపాట మిర్చి**



చపాట మిర్చిని స్థానికంగా దొడ్డుకాయ, లబ్బకాయ, నీటి కాయ, మోదాలు, దేశవాళీ, సింగిల్ పట్టి, డబుల్ పట్టీ, టమోటా.. ఇలా వివిధ రకాల పేర్లతో పిలుస్తారు.జీఐ జర్నల్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం.. ఉమ్మడి వరంగల్‌లో నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ములుగు, శాయంపేట్, పరకాల, నడికుడ, మొగుల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, ఘనపూర్, భూపాలపల్లి, వెంకటాపూర్ ప్రాంతాలకు ఈ పంట సాగు పరిమితమైంది.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త భాస్కర్ కొంతకాలం 'చపాట'పై పరిశోధనలు చేశారు. ఈ పంట కొన్ని ప్రాంతాలకే పరిమితమవడంపై ఆయన బీబీసీకి వివరించారు.'ఈ ప్రాంతాల్లో అధిక వర్షపాతం, చల్లటి వాతావరణం, కాయ అభివృద్ధి దశలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. ఇక్కడి ఎర్ర, నల్ల రేగడి నేలల్లో ఉదజని సూచిక (పీహెచ్) 7.5 వరకు ఉండటం వల్ల సాధారణ మిరప రకాలతో పోలిస్తే అధిక రంగు, తక్కువ కారం లక్షణాలుంటాయి. మిరపలోని అతి తక్కువ ఎస్‌హెచ్‌యూ (స్కావిల్లే హీట్ యూనిట్స్)వల్ల ఘాటు తక్కువగా ఉంటుంది" అని భాస్కర్ చెప్పారు.చపాట మిర్చిలోని ప్రత్యేక లక్షణాల వల్ల పచ్చళ్లు, పానీయాలు, ఆహారశుద్ధి, ఐస్‌క్రీమ్ కలర్స్, లిప్ స్టిక్, నూనెల తయారీలలో వాడుతున్నారని ఆయన తెలిపారు.స్థానిక మార్కెట్‌లతో పాటూ జాతీయస్థాయిలో దిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చపాట మిర్చి ఎగుమతి చేస్తున్నారు.ప్రతి సంవత్సరం సుమారు ఏడు వేల ఎకరాల్లో 10 వేల మెట్రిక్ టన్నుల చపాట మిర్చి ఉత్పత్తి జరుగుతోందని భాస్కర్ తెలిపారు."ఒక్కో ప్రాంతంలో ఒక్కో పంట ఎక్కువగా పండిస్తుంటారు. మాకు చపాట మిర్చి ప్రత్యేకం. దీని రంగు బాగుంటుంది. పచ్చళ్లకు ఉపయోగిస్తాం. కూరల్లో చిక్కదనం (గ్రేవీ) వస్తుంది. ఏటా ఈ కారం పొడిని పంపాలని దూరప్రాంతాల బంధువులు, స్నేహితుల నుంచి కాల్స్ వస్తాయి" అని తిమ్మంపేటకు చెందిన మహిళా రైతులు, గృహిణులైన నరహరి సునీత, పాలడుగుల స్వప్న వివరించారు.రైతులు చపాట మిర్చి విత్తనాలను సంప్రదాయ పద్ధతిలో ఇంటి వద్దే తయారు చేస్తున్నారు.ఆగస్టులో విత్తనాలు వేసి, నారు పోస్తారు. సెప్టెంబర్ మొదటి వారంలో నాట్లు వేస్తారు. పంట కాలం 5 నుంచి 6 నెలలు.చపాట విత్తన నిల్వలో మహిళలది చెప్పుకోదగ్గ పాత్ర ఉంది.తిమ్మంపేటకు చెందిన శ్రీమతమ్మ ఈ పంట గురించి మాట్లాడుతూ.. "చపాట మిర్చి మా జీవితంలో ఒక భాగం. ఈ పంట సాగులో 50 ఏళ్ల అనుభవం నాది. విత్తనాలు ఇంటి వద్దే తయారు చేస్తాం. నాణ్యమైన కాయల నుంచి విత్తనాలు తీసి ఎండబెట్టి, పురుగు పట్టకుండా పొడరు (రసాయనం కలిపి) నిల్వచేస్తాం. నారు పోసే ముందు మరోసారి ఎండబెడతాం" అని అన్నారు.చపాట మిర్చికి కొన్నేళ్లుగా దోమ, నల్లి తెగుళ్లు సోకుతున్నాయి. తక్కువ విస్తీర్ణంలో సాగయ్యే ఇలాంటి పంటల విత్తనాలు భద్రపరచడం, పరిరక్షించడం సవాల్‌తో కూడుకున్న పని అని శాస్త్రవేత్తలు అంటున్నారు. ప్రతి ఏటా విత్తనశుద్ధి క్రమం తప్పకుండా జరపాలని సూచిస్తున్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తల రిపోర్టుల ప్రకారం.. గత 80 ఏళ్ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చపాట మిర్చి సాగవుతోంది.ప్రత్యేక లక్షణాలున్న ఈ చపాట మిర్చికి జీఐ గుర్తింపు కోసం



వరంగల్ జల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన రైతులు సంఘంగా ఏర్పడి 'తిమ్మంపేట చిల్లీ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' పేరుతో 2022లో దరఖాస్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీ పరిధిలోని జన్నారెడ్డి వెంకట్ రెడ్డి హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ (మల్యాల, మహబూబాబాద్ జిల్లా) జీఐ గుర్తింపునకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక, పరిశోధనా సహకారాలను అందించింది."జీఐ గుర్తింపుతో దూరప్రాంతాల నుంచి మా దగ్గరికే కొనుగోలుదారులు వస్తారు. మార్కెటింగ్ అవకాశాలు మెరుగవుతాయి. మధ్యవర్తులు లేకుండా మా సంఘంతో నేరుగా వ్యాపారం చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. తక్కువ విస్తీర్ణంలో పండించే పంట కాబట్టి స్థిరమైన ధర పలుకుతుంది" అని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్ రెడ్డి బీబీసీతో అన్నారు.'జీఐ ట్యాగ్‌తో చపాట సాగు చేసే రైతులు సొంత లోగోతో బ్రాండ్ క్రియేట్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వీరి ఉత్పత్తులకు ఎక్కువ ధర పలికే అవకాశాలుంటాయి. ఈ పంట సాగు ప్రాంతాల్లో లోకల్ టూరిజం కూడా అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ ప్రదర్శనల్లో వరంగల్ చపాట చిల్లీ ఉత్పత్తులు ప్రదర్శించవచ్చు" అని శాస్త్రవేత్త భాస్కర్ తెలిపారు.

# కుంభమేళాతో కోనసీమలో కొందరు రైతుల ఆనందం



కొన్నేళ్లుగా సరైన గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి ఖర్చులు రాక నష్టాలలోనే సాగు చేస్తోన్న కోనసీమ కొబ్బరి రైతులలో ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళా ఉత్సాహం నింపింది.కోనసీమ నుంచి భారీ సంఖ్యలో కొబ్బరికాయలు కుంభమేళాకు ఎగుమతి కావడంతో ఇక్కడి రైతులు చాలాకాలం తర్వాత లాభాలు కళ్లజూశారు.ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో "కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న" అనే సామెత బాగా వినపడేదని పెద్దలు చెబుతుంటారు. కొడుకులు చూసినా చూడకపోయినా ఇంటి దగ్గర పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చు అనే నమ్మకంతో ఇక్కడి ప్రజలు ఉండేవారు.అంతటి వైభవం ఉన్న కొబ్బరి పంటను నమ్ముకున్న రైతులు కొన్నాళ్లుగా నష్టాల్లో ఉన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు.సరిగ్గా ఈ సమయంలోనే గతనెలలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా మొదలైంది.కుంభమేళాలో జరిగే పూజలు, ఇతరత్రా వైదిక కార్యకలాపాల కోసం కోనసీమ జిల్లా నుంచి పెద్దసంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ధర కూడా 14 నుంచి 16 రూపాయల వరకు చేరడంతో రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన కొబ్బరికాయలు**

"ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న కుంభమేళా.. కోనసీమ కొబ్బరి రైతులకు వరం అనే చెప్పాలి. కుంభమేళాకు లక్షల సంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడటంతో కొబ్బరి ధరలు అమాంతం పెరగడం ఆనందదాయకం.



చాలాకాలం తర్వాత కొబ్బరి ధరలు పెరగడం వల్ల రైతులు చాలా ఉత్సాహంగా ఉన్నారు" అని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కొబ్బరి రైతు, కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ బీబీసీకి తెలిపారు.మరో రైతు, అమలాపురానికే చెందిన అబ్బిరెడ్డి రంగబాబు మాట్లాడుతూ "మా కొబ్బరి కాయ కుంభమేళాకు వెళ్లింది కాబట్టే ఎంతో కొంత గిట్టుబాటు ధర వచ్చింది. ఐదారేళ్ల కిందట ఐదారు రూపాయలే ఉండగా, మొన్నటివరకు పది రూపాయలు రావడం గగనంగా మారింది. ఇప్పుడు ఏకంగా 14 రూపాయలకు కొంటున్నారు" అని అన్నారు.ఇక మరో రైతు వంకాయల స్వామి ప్రకాశ్ మాట్లాడుతూ.. 'నా పొలంలోని కాయలు కుంభమేళాకు వెళ్లడంతో వెయ్యి కాయల ధర రూ. 16 వేల నుంచి 16,500 వరకు వెళ్లింది' అని సంతోషాన్ని వెలిబుచ్చారు.కాగా, కుంభమేళా తర్వాత పరిస్థితి ఏమిటనే ఆందోళన కోనసీమ కొబ్బరి రైతుల్లో కనిపిస్తోంది."కుంభమేళా అయిపోతోందన్న భయం ఇక్కడి రైతుల్లో కనిపిస్తోంది. ధర మళ్లీ నెమ్మదిగా పాత స్థితికి చేరుకుంటుందన్న ఆందోళన రైతుల్లోఉంది" అని గోపాలకృష్ణ అన్నారు.

**కొబ్బరి రైతుల సమస్యేంటి?**

ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం మూడో స్థానంలో ఉంది. ఉత్పత్తిలో దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక తరువాత ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది.రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉండగా, ఒక్క డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే లక్షా 5వేల ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది.

2000 సంవత్సరం వరకు కొబ్బరి సాగు బాగానే ఉండేది.అయితే ఆ తర్వాతి నుంచి ఎర్ర నల్లి, తెల్ల దోమ వంటి తెగుళ్లు ఆశించడంతో దిగుబడి బాగా తగ్గింది.మరోవైపు మార్కెట్లో ధరలు హెచ్చుతగ్గులుగా ఉండటం వల్ల కూడా నష్టపోతున్నామని కొబ్బరి రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమతో..**

"కోనసీమలో ఎకరం కొబ్బరి తోట ఉంటే ప్రతి నెలా వెయ్యి కొబ్బరి కాయలు దించే వారు. కానీ 2000 సంవత్సరంలో అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమ వల్ల పంట తీవ్రంగా దెబ్బతిని కాయసైజు, నాణ్యత తగ్గింది. దేశంలో ముందుగా పొలాచ్చిలో కనిపించిన ఆ తెల్ల దోమ ఆ తర్వాత అన్ని ప్రాంతాల్లోని కొబ్బరి పంటలనూ నాశనం చేసింది. అప్పటి నుంచి దిగుబడులు తగ్గాయి. గతంలో ప్రతి నెలా లేదంటే 45 రోజులకు పంట వచ్చేది. ఇప్పుడు మూడు, నాలుగు నెలలకు పంట వస్తోంది" అని రైతులు గోపాలకృష్ణ, అబ్బిరెడ్డి రంగబాబు చెప్పారు.

**కాయ నాణ్యత కూడా..**

"తెల్లదోమ ప్రభావంతో పాటు నల్లతెగులు వల్ల కొబ్బరిపై మచ్చలు ఏర్పడి.. కాయ సైజు తగ్గిపోతోంది. తద్వారా దిగుబడి తగ్గుతోంది. కాయ బాగుంటే ఇచ్చే రేటుకు, మచ్చ ఉన్న కాయకి ఇచ్చే రేటుకు తేడా సగానికి సగం ఉంటుంది. ఒకప్పుడు మొత్తం ఆకు పచ్చగా కనిపించే కొబ్బరితోటలో ఇప్పుడు మచ్చకాయలే ఎక్కువ కనిపిస్తున్నాయి" అని రైతు వంకాయల స్వామి ప్రకాశ్ బీబీసీకి తెలిపారు.పంటకు ఆశించే తెగుళ్లకు రైతులందరూ మందులు స్ప్రే చేస్తేనే ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు.పక్క పొలంలోని రైతు చేయకపోయినా.. ఆ పంట తెగులు పక్కనే ఉన్న మందు కొట్టిన పంటను కూడా నాశనం చేస్తోందని, పంట ఎదగనివ్వడం లేదని పేరూరుకు చెందిన రైతు మోటూరు సూరిబాబు అన్నారు.

**'ప్రభుత్వాలు ఆదుకోవాలి'**

"కోనసీమలో కొబ్బరి ఉప ఉత్పత్తుల తయారీ లేకపోవడం వల్ల కేవలం కొబ్బరికాయలు ఎగుమతిపైనే రైతులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ముందుగా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తేనే సీజన్‌లతో సంబంధం లేకుండా కొబ్బరి రైతు స్థిరమైన లాభాలను పొందుతారు" అని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె. శ్రీనివాసరావు బీబీసీతో అన్నారు.అలాగే కేంద్రప్రభుత్వం కొబ్బరికాయలకు గిట్టుబాటు ధరను పెంచాలని ఆయన కోరారు."కేంద్రం ఈ ఏడాది బంతి కొబ్బరికి రూ. 12,100, మిల్లింగ్ కొబ్బరికి రూ.11, 528 గిట్టుబాటు ధరగా ప్రకటించింది. కానీ రైతుకు పెరిగిన పెట్టుబడి ధరలు, దిగుబడి స్థాయిలు చూస్తే ఆ ధరలు ఏమాత్రం సరిపోవు" అని శ్రీనివాసరావు చెప్పారు.

క్వింటా కొబ్బరికి కనీసం రూ. 15 వేలు ఉండాలని రైతులు అడుగుతున్నారని, ఆ మేరకు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.నాఫెడ్ (నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) లేదా ఆయిల్‌ఫెడ్ (ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొబ్బరి కొనుగోలు చేయాలని శ్రీనివాసరావు కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునిస్తేనే కొబ్బరి రైతు సాగు చేసే పరిస్థితి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణకొబ్బరి రైతులకు లాభాలు ఎలా తీసుకురావాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వపరంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ బీబీసీకి తెలిపారు."ముందుగా ప్రభుత్వపరంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. కోల్డ్ స్టోరేజీల మాదిరిగా రైతులు కొబ్బరి పంట రాగానే అవసరమైతే మూడు, నాలుగు నెలలు దాచుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్మకునే వీలు కల్పిస్తాం" అని ఆయన చెప్పారు.అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేసి కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల తయారీ, అమ్మకాన్ని ప్రోత్సహిస్తామని రమణ చెప్పారు.



# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో 121 దుర్గాలను అధిరోహించానంటున్న ఏడేళ్ల చిన్నారి

## ఏడేళ్ల వయసుకే 121 కోటలు ఎక్కిన శర్విక





మీరెప్పుడైనా ఒక దుర్గాన్ని (కోటను) ఎక్కడానికి వెళ్లినప్పుడు, రెండు జడలు వేసుకుని, ముళ్ల పొదలను తెంపుకుంటూ ముందుకు వెళ్తున్న చిన్నారి అక్కడ కనిపించిందంటే ఆమె పేరు శర్విక.ఏడేళ్ల ఆ బాలిక ఇప్పటికే 121 కోటలు ఎక్కేసింది. ఇదొక్కటే కాదు...'ఛత్రపతి శివాజీ మహరాజ్ కి జై' అనే నినాదాలతో మరిన్ని కోటలు ఎక్కడానికి సన్నద్ధమవుతోంది.ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ట్రెక్కింగ్‌కు క్రేజ్ పెరిగిపోయింది. మహారాష్ట్రలో చాలామంది పర్వతారోహకులు (ట్రెక్కర్లు) కనిపిస్తుంటారు. కానీ ఏడేళ్ల వయసున్న ట్రెక్కర్లు చాలా అరుదు.సహ్యాద్రి పర్వతాల్లోని 121 కోటల్లో ఆమె భారత జాతీయ జెండాను ఎగరేసింది. ఒక కోటను ఎన్నిసార్లు అధిరోహించినా, దాన్ని ఒక్కసారిగానే ఆమె పరిగణిస్తుంది.మహారాష్ట్రలో అత్యంత ఎత్తయిన శిఖరం ఎక్కిన అతి చిన్నవయస్కురాలు శర్విక జితేన్ మాత్రే. ఆమె పేరు మీద చాలా రికార్డులున్నాయి.ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, డైమండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఓఎంజీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటివాటిలో ఆమె పేరు నమోదయింది.రెండున్నరేళ్ల వయసులో శర్విక మొదటిసారి ఒక కోట ఎక్కింది. మహారాష్ట్రలో అధిరోహించడం కష్టంగా భావించే కోటల్లో పన్వెల్- కర్జాట్ దగ్గరలోని కల్వంటిన్ శుక్లా కోట ఒకటి. మహారాష్ట్ర నుంచి ఈ కోట ఎక్కిన మొదటి బాలిక శర్విక.మూడేళ్ల వయసులో ఆమె నాసిక్ జిల్లాలోని సల్హేర్ కోటను అధిరోహించింది. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతాల్లో అత్యంత ఎత్తయిన దుర్గం ఇదే.నాలుగేళ్ల వయసు రాకముందే కల్సుబాయ్ శిఖరాన్ని అధిరోహించింది. మహారాష్ట్రలో ఇదే ఎత్తయిన కొండ. నాలుగేళ్ల వయసులో ఆ చిన్నారి గుజరాత్‌లోనే ఎత్తయిన గిర్నార్ శిఖరాన్ని ఎక్కింది.ఏడేళ్ల వయసుకు శర్విక 121 కొండలను ఎక్కింది. వాటిలో ఎక్కువభాగం ఎక్కడానికి కష్టంగా ఉండేవి, దుర్భేధ్యమైనవే. మహారాష్ట్రలోని రాజ్‌గఢ్, రాయ్‌గఢ్ మొదలుకుని రోహిడా, పురందర్, కైలాస్‌గఢ్..ఇలా అనేకం ఆమె అధిరోహించిన దుర్గాల జాబితాలో ఉన్నాయి.

**రెండున్నరేళ్ల వయసులోనే కోట అధిరోహణ**

రెండున్నరేళ్ల వయసులో శర్విక మొదటిసారి రాయ్‌గఢ్ కోటను ఎక్కింది. తనకు ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టమని, శివాజీ మహరాజ్ కోటలు ఎక్కేవారని శర్విక బీబీసీతో చెప్పింది."శివాజీ మహరాజ్ కథలు వింటుంటే నాకు సంతోషంగా ఉంటుంది. ప్రత్యేక శక్తి వచ్చిన అనుభూతి కలుగుతుంది" అని శర్విక చెప్పింది.

**ఏడేళ్ల వయసులోనే ఎంతో మందికి రోల్ మోడల్**

ట్రెక్కింగ్‌కు వెళ్లినప్పుడు కొంతమంది ధైర్యం కోల్పోతారని, కానీ వారు శర్విక కోటను ఎక్కుతున్న విధానం చూస్తే, తాము కూడా కోట చివర వరకు ఎక్కడం మొదలుపెడతారని ఆమె తల్లిదండ్రులు చెబుతున్నారు."శర్విక కోట ఎక్కిన తర్వాత ఎవరో ఒకరు ఆమె వీడియో తీసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తారు. మేం అక్కడినుంచి ఇంటికి చేరుకునే సమయానికి ఆ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంటుంది" అని ఆమె తండ్రి జితేన్ మాత్రే చెప్పారు.మొదటిసారి రాయ్‌గఢ్ కోట ఎక్కిన తర్వాత కోటలంటే తనకు అంతకంతకూ ఇష్టం పెరుగుతోందని శర్విక బీబీసీతో చెప్పారు.శర్విక తల్లిదండ్రుల పర్వతారోహకులు. వాళ్లిద్దరికీ ట్రెక్కింగ్ అంటే ఇష్టం. అలా పర్వతారోహణపై శర్వికకు కూడా ఆసక్తి పెరిగిందని ఆమె తల్లి అమృత మాత్రే చెప్పారు.

**చిన్నతనం నుంచి ఫోన్, టీవీకి ఆమడ దూరం**

శర్వికకు ఫోన్, టీవీ చూడాలన్న ఆలోచన ఉండదు. తల్లిదండ్రులు వాటి నుంచి ఆమెను దూరంగా ఉంచారు. శారీరక వ్యాయామం, బయటికెళ్లి ఆడుకోవడం శర్వికకు ఇష్టం.ట్రెక్కింగే కాకుండా ప్రస్తుతం రాక్ క్లైంబింగ్‌ను కెరీర్‌గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోంది శర్విక.కోటలు ఎక్కడం ఇప్పుడామెకు హాబీ అయింది. ఆమెకు, ఆమె కుటుంబానికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్న హాబీ ఇది.ఏడేళ్ల వయసుకే 121 కోటలు ఎక్కిన శర్విక.ప్రతి కోట నుంచి శర్విక మట్టి సేకరిస్తుంది. దాన్ని ఇత్తడి పాత్రలో దాస్తుంది. అది ఏ కోట నుంచి తెచ్చిందో దానిని పేరును ఆ పాత్ర మీద రాస్తుంది.తాను విన్న పూర్వీకుల కథలను ఆమె బీబీసీ బృందానికి చెప్పింది.ఆగ్రా కోట నుంచి శివాజీ మహరాజ్‌కు స్వేచ్ఛ లభించడం నుంచి హిర్కానీ సాహస కథలదాకా ఇందులో ఉన్నాయి. శివాజీ జీవిత విశేషాలకు సంబంధించిన పుస్తకాలు ఆమె దగ్గర ఉన్నాయి.

**రాక్ క్లైంబింగ్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్న ఆశయం**

శర్వికకు ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టం. అందుకే ఆమెకు రాక్ క్లైంబింగ్ నేర్పించాలని ఆమె తండ్రి నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆమె కుటుంబం అలీబాగ్ నుంచి పుణెకు మకాం మార్చింది. రాక్ క్లైంబింగ్‌లో భారత్‌కు శర్విక ప్రాతినిధ్యం వహించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు."అలీబాగ్ చాలా బాగుంటుంది. కానీ, శర్విక కోసం ఇష్టం లేకపోయినా పుణెకు మారాం" అని శర్విక తండ్రి జితేన్ మాత్రే చెప్పారు.శర్విక చరిత్ర సృష్టిస్తుందని ఆమె కోచ్ అమోల్ జోగ్‌దండ్ విశ్వాసం వ్యక్తంచేశారు. శర్విక మొదటిసారి పైకి ఎక్కడం చూసినప్పుడు తాను నమ్మలేకపోయానని ఆయన అన్నారు. ఒక చిన్నారి అంత బాగా కోటలను ఎలా ఎక్కగలుగుతుందోనని ఆశ్చర్యపోయినట్లు ఆయన చెప్పారు.ప్రపంచ వేదికపై తన పేరు రాసుకోగల సామర్థ్యం ఆమెకుందని తనకు అనిపిస్తోందని అమోల్ తెలిపారు.

**'శివాజీ కోటలను పరిరక్షించాలి'**

శర్వికకు కోటలు ఎక్కడం ఇష్టం. అలాగే ట్రెక్కింగ్‌కు వెళ్లినప్పుడు చెత్త, ప్లాస్టిక్ బాటిళ్లు వంటివాటన్నింటినీ ఏరివేస్తుంది. ట్రెక్కింగ్ అయిపోయిన తర్వాత సేకరించిన వ్యర్థాలన్నింటినీ చెత్తబుట్టలో వేస్తుంది."కోటలను మరమ్మత్తు చేయడానికి, పరిరక్షించడానికి నేటి తరం చర్యలు తీసుకుంటే మహారాష్ట్ర కోటలు మళ్లీ పూర్వవైభవం సాధించడానికి ఎక్కువ రోజులు పట్టదు" అని శర్విక తండ్రి చెప్పారు.

# బ్రిటీషు వారికి క్షమాపణ చెప్పమని సావర్కర్‌ను గాంధీ కోరారా?





కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ జర్నలిస్టు అరుణ్ శౌరీ రాసిన 'ది న్యూ ఐకాన్ – సావర్కర్ అండ్ ది ఫ్యాక్ట్స్' అనే పుస్తకం ఇటీవల విడుదలైంది. ఈ పుస్తకంలో వీడీసావర్కర్ రచనలను, ఆయన వ్యక్తిత్వాన్ని అరుణ్ శౌరీ నిశితంగా సమీక్షించారు.సావర్కర్ రాసిన పత్రాలు, బ్రిటిషు రికార్డుల ఆధారంగా అరుణ్ శౌరీ ఈ పుస్తకాన్ని రాశారు

**బ్రిటిషు వారితో సావర్కర్**

వినాయక్ దామోదర్ సావర్కర్‌పై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సావర్కర్‌ను దేశభక్తుడు, జాతీయవాది అని బీజేపీ పిలుస్తుండగా, కాంగ్రెస్ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.సావర్కర్ గొప్ప హేతువాది అని, ఆ విషయంలో ఆయనను అభినందిస్తున్నట్లు అరుణ్ శౌరీ తెలిపారు."సావర్కర్ అనేక ఆచారాలను ప్రశ్నించారు, దానికి ఆయనను అభినందిస్తున్నాను. కానీ, ఆయన బ్రిటిషు వారికి సాయం చేశారు" అని అరుణ్ అన్నారు."జాతీయ స్థాయిలో స్వాతంత్ర్యం కోసం ఉద్యమం జరుగుతున్నప్పుడు బ్రిటిషు వారికి సావర్కర్ మద్దతుగా నిలిచారు. బ్రిటిషు వారికి రాజకీయంగా సహాయం చేస్తానని వాగ్దానం చేశారు" అని అరుణ్ శౌరీ చెప్పారు."సావర్కర్ బ్రిటిషు వారి షరతులను అవసరానికి మించి అంగీకరించారు. అవి ఆయనను జైలు నుంచి విడుదల చేయడానికి సంబంధించినవి కూడా కావు. సావర్కర్ వైస్రాయ్ లిన్‌లిత్‌గోను కలిసినప్పుడల్లా, ఆ సమావేశానికి సంబంధించిన పూర్తి రికార్డును లిన్‌లిత్‌గో లండన్‌కు పంపేవారు. ఆ రికార్డులలో 'సావర్కర్ నన్ను రెండుసార్లు వేడుకున్నారు' అని లిన్‌లిత్‌గో రాశారు" అని అరుణ్ తెలిపారు.

**సావర్కర్ క్షమాపణ**

సావర్కర్ రాసిన క్షమాపణలపై అనేక ఊహాగానాలు ఉన్నాయి. వాస్తవానికి, నాసిక్ కలెక్టర్ హత్యలో సావర్కర్ దోషిగా తేలారు. ఆయనపై 25 సంవత్సరాల చొప్పున రెండు వేర్వేరు శిక్షలు విధించారు.ఆ శిక్షను అనుభవించడానికి ఆయనను అండమాన్ (కాలాపానీ)కి పంపారు. జైలుకు వెళ్లిన తర్వాత సావర్కర్ బ్రిటిషు వారికి చాలా క్షమాపణ లేఖలు రాశారు. ఈ విషయంపై పలువురు సావర్కర్‌ను విమర్శించారు.అయితే, బ్రిటిషు వారికి క్షమాపణ చెప్పడాన్ని సావర్కర్, ఆయన మద్దతుదారులు సమర్థించుకున్నారు.అది తమ వ్యూహంలో భాగమన్నారు. దీంతో కొన్ని రాయితీలు పొందవచ్చన్నారు. సావర్కర్ ఇచ్చిన ఈ వివరణను అరుణ్ శౌరీ తన పుస్తకంలో ప్రస్తావించారు.సావర్కర్ క్షమాపణలను శివాజీ వంటి వ్యూహాలుగా అరుణ్ శౌరీ భావించడం లేదు."శివాజీకి (ఔరంగజేబు లేదా ఆయన సైన్యం వల్ల) ఎప్పుడు ఇబ్బందులు ఎదురైనా, దక్షిణాదిని గెలవడానికి సహాయం చేస్తానని ఔరంగజేబుకు ఉత్తరం రాసేవారు. ఔరంగజేబు అక్కడి నుంచి వెళ్లిన వెంటనే, శివాజీ మళ్లీ తన పని తాను చేసుకునేవారు. కానీ, సావర్కర్ బ్రిటిషు వారి వద్ద శివాజీ వ్యూహాన్ని అనుసరించారా? అంటే కచ్చితంగా కాదు. ఆయన బ్రిటిషు వారికి సాయం చేస్తూనే ఉన్నారు" అని అరుణ్ తెలిపారు.



**క్షమాపణ కోరమని గాంధీజీ అడిగారా?**

సావర్కర్ దుష్ప్రచారాలకు బాధితుడని 2021లో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ వేదికపై వ్యాఖ్యానించారు. గాంధీజీ కోరిక మేరకే సావర్కర్ క్షమాపణలు రాశారని ఆయన ఆరోపించారు.దీనిపై అరుణ్ శౌరీ మాట్లాడుతూ "1910లో సావర్కర్‌ని దోషిగా నిర్ధరించిన విషయం ఆయనకు (రాజ్‌నాథ్‌సింగ్‌కు) తెలియకపోవచ్చు. జైలు శిక్ష అనుభవించేందుకు సావర్కర్‌ను అండమాన్‌కు పంపారు. అయితే, ఆయన రెండు నెలల్లోనే క్షమాపణ చెప్పారు. ఆ తర్వాత అనేక క్షమాపణ లేఖలు రాశారు. ఆ సమయంలో గాంధీ దక్షిణాఫ్రికాలో (1910-11) ఉన్నారు. 1915లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చారు. సావర్కర్ అప్పటికే నాలుగేళ్లు జైలులో ఉన్నారు, ఐదు క్షమాపణలు దాఖలు చేశారు" అని అన్నారు.శౌరీ వివరిస్తూ "రాజకీయ ఖైదీలందరికీ బ్రిటిషు వారు సాధారణ క్షమాభిక్షప్రకటించినప్పుడు సావర్కర్ పేరును అందులో చేర్చలేదు. దీంతో సావర్కర్ తమ్ముడు నారాయణ్ గాంధీజీ సలహా కోరారు. దీంతో సావర్కర్ తన పిటిషన్‌లో తాను రాజకీయ ఖైదీ అని రాస్తే, అప్పుడు ఆయన కూడా క్షమాభిక్ష పరిధిలోకి వస్తారని గాంధీజీ సూచించారు. సావర్కర్ అదే చేశారు. ఆయనతో పాటు జైలులో ఉన్న తన సోదరులు భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకం కాదని హామీ ఇచ్చారు" అని తెలిపారు.

**గాంధీజీకి మిత్రుడా?**

1948లో మహాత్మాగాంధీ హత్యకు గురైన ఆరో రోజున, ఈ హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై సావర్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, ఫిబ్రవరి 1949లో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు.సావర్కర్ ప్రకారం, ఆయన ఒకప్పుడు గాంధీజీకి స్నేహితులు. ఇంతకీ గాంధీజీతో సావర్కర్‌కు ఎలాంటి సంబంధం ఉండేది. ఇద్దరూ స్నేహితులేనా?ఈ ప్రశ్నకు అరుణ్ శౌరీ సమాధానమిస్తూ "అస్సలు కాదు. నిజానికి గాంధీజీని సావర్కర్ అసహ్యించుకున్నారు. గాంధీజీని ఆయన మూరు?డు, పిచ్చివాడనేవారు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి అంటుండేవారు. 'నడిచే ప్లేగు' అనేవారు" అని తెలిపారు.

**'హిందుత్వ నుంచి హిందూమతాన్ని కాపాడాలి'**

సావర్కర్ 1923లో 'హిందుత్వ – ఎవరు హిందువు?' అనే పుస్తకం రాశారు. ఇందులో ఆయన తొలిసారిగా హిందుత్వను రాజకీయ సిద్ధాంతంగా ఉపయోగించుకున్నారు.దీనిపై అరుణ్ శౌరి స్పందిస్తూ "సావర్కర్ తను రాసిన పుస్తకంలో హిందుత్వ, హిందూయిజం చాలా భిన్నమైనవని రాశారు" అని తెలిపారు.హిందూమతాన్ని హిందుత్వనుంచి కాపాడాలని శౌరీ 'ది న్యూ ఐకాన్ – సావర్కర్ అండ్ ది ఫ్యాక్ట్స్' పుస్తకంలో విజ్ఞప్తి చేశారు."సావర్కర్ ఆశించిన హిందుత్వం వస్తే ఇక మనది భారతదేశం కాదు, పాకిస్తాన్‌గా మారుతుంది. అది 'కాషాయరంగులోని ఇస్లామిక్ రాజ్యం' అవుతుంది" అని శౌరీ అభిప్రాయపడ్డారు."సావర్కర్ హిందుత్వం క్రూరత్వాన్ని, ద్వేషాన్ని బోధిస్తుంది. ఒక సమాజం అటువంటి విలువలను అవలంబిస్తే హిందూ మతం ఎక్కడ మిగులుతుంది?" అని అరుణ్ శౌరీ ప్రశ్నించారు.

# ఫాల్స్ కిల్లర్ వేల్స్: ఇవి ఒడ్డుకు ఎందుకు వచ్చాయి, వీటిని కాల్చి చంపాలని ఎందుకనుకుంటున్నారు?



ఆస్ట్రేలియాలోని టాస్మానియా దీవిలో ఓ మారుమూల తీరం వద్ద పెద్ద ఎత్తున చిక్కుకుపోయి అవస్థ పడుతున్న 90 'ఫాల్స్ కిల్లర్ వేల్స్'కు కారుణ్య మరణం ప్రసాదించాలని అధికారులు నిర్ణయించారు. 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' అనేవి డాల్ఫిన్ జాతికి చెందిన జంతువులు.సంక్లిష్ట పరిస్థితుల కారణంగా వీటిని కాపాడటం అసాధ్యమని అక్కడికి చేరుకున్న నిపుణుల బృందం చెప్పింది.టాస్మానియా దీవి వాయువ్య మూలన ఉన్న ఆర్థర్ నది ఒడ్డుకు 157 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' కొట్టుకు వచ్చాయి. అక్కడికి చేరిన కొద్దిసేపటికే 67 చనిపోయాయి. దీంతో మిగిలిన 90 'ఫాల్స్ కిల్లర్ వేల్స్'కు కారుణ్యమరణం ప్రసాదించాలని అధికారులు నిర్ణయించారు.టాస్మానియాలో ఇటీవల సంవత్సరాలలో తిమింగలాలు కొట్టుకొచ్చిన సంఘటనలు చాలానే చోటుచేసుకున్నాయి. 2020లో ఇక్కడ భారీ సంఖ్యలో తిమింగలాలు కొట్టుకు వచ్చాయి. కానీ, గడిచిన 50 ఏళ్లలో 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కొట్టుకు రాలేదు.

**6 మీటర్లు, 1.5 టన్నుల బరువు**

'ఫాల్స్ కిల్లర్ వేల్స్' సాంకేతికంగా ప్రపంచంలోనే అతిపెద్ద డాల్ఫిన్ జాతికి చెందినది. ఓర్కా(కిల్లర్ వేల్)తో దగ్గరి పోలికలు ఉంటాయి. ఇవి 6 మీటర్లు (19 అడుగులు) వరకు పెరుగుతాయి. 1.5 టన్నుల బరువు ఉంటాయి.ఈ 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' ఇప్పటికే తీరం వద్ద 24 నుంచి 48 గంటలుగా ఉన్నాయని, ఇవి తీవ్ర ఒత్తిడిలో ఉన్నాయని అధికారులు బుధవారం చెప్పారు.తన కుమారుడు రాత్రి వేళ షార్క్ చేపల వేటకు వెళ్లిన సందర్భంలో ఒడ్డుకు కొట్టుకువచ్చిన ఫాల్స్ కిల్లర్ వేల్స్ గుంపును గమనించి తనకు చెప్పడంతో బుధవారం ఉదయం అక్కడకు వెళ్లినట్టు స్థానిక నివాసి జోసెలిన్ ఫ్లింట్ ఆస్ట్రేలియన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌కు చెప్పారు.'అక్కడ వాటి కళ్లు సాయం చేయమని అభ్యర్థిస్తున్నట్టుగా కనిపించాయి" అని చెప్పారు."నిజంగా అది చాలా భయంకరమైనది" అని ఆయన చెప్పారు.

**ఎందుకు చంపుతున్నారు?**

'ఫాల్స్ కిల్లర్ వేల్స్' చిక్కుకున్న ప్రాంతం లాన్‌సెస్టన్ సిటీకి 300 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రదేశానికి దారీతెన్ను లేదని, సరైన రవాణా సదుపాయాలు లేవని, రక్షణ పరికరాలను తరలించడం సాధ్యమయ్యే పని కాదని సముద్ర జీవశాస్త్రవేత్త క్రిస్ కర్లియన్ మీడియాకు చెప్పారు. ఇది అత్యంత క్లిష్టమైన ప్రాంతమని ఆయన చెప్పారు."ఈ ప్రాంతానికి ఉన్న మార్గం నిటారుగా రాళ్లతో ఉంటుంది. ఆ దారిలో ఒకే వాహనం వెళుతుంది. అక్కడ, నాలుగు చక్రాల వాహనాలు లభిస్తాయి కానీ, పెద్దగా ఉండవు" అని తెలిపారు.'ఫాల్స్ కిల్లర్ వేల్స్'ను ఒడ్డు నుంచి తిరిగి సముద్రంలోకి పంపేందుకు అనువైన వాతావరణ పరిస్థితులు లేవు. అధికారులు ఓ రెండింటిని సముద్రంలోకి పంపడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.ఎగసిపడే అలలను దాటి ఇవి ఈత కొట్టలేవు, అందుకే అవి వెనక్కు కొట్టుకువచ్చేస్తున్నా యని టాస్మానియా ఉద్యానవనాలు, వన్యప్రాణి సేవలకు చెందిన షెల్లీ గ్రహం చెప్పారు.మరో రెండురోజులపాటు వాతావరణం ఇలాగే ఉంటుందనే అంచనాల నడుమ పశువైద్య నిపుణులు వీటికి కారుణ్య మరణం ప్రసాదించాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నారు."ఇవి ఇక్కడ ఎంత ఎక్కువసేపు ఉంటే అంత ఎక్కువ బాధను అనుభవిస్తాయి. ప్రత్యామ్నాయ పద్ధతులన్నీ విఫలమయ్యాయి. కారుణ్యమరణమనేది చివరి ఎంపిక" అని డాక్టర్ కార్తెన్ చెప్పారు.వీటిని కాల్చి చంపే పని బుధవారం మొదలై గురువారం కూడా కొనసాగుతుందని చెప్పారు.

# ఇష్టం లేని పేరు మార్చుకోవడం ఎలా, చట్టపరమైన ప్రక్రియలు ఏంటి?



చాలామంది రకరకాల కారణాల రీత్యా తమ పేరు మార్చుకుంటూ ఉంటారు. కొందరికి చిన్నప్పుడు పెట్టిన పేరు నచ్చక, మరికొందరికి సర్టిఫికెట్లలో పేరు, తమ పేరు వేరు వేరుగా ఉన్నందున, ఇంకొందరు జాతకం ప్రకారం, మరికొందరు సంఖ్యాశాస్త్రం మేరకు, కొందరు పెళ్ళయ్యాక, విడాకుల తరువాత, మతం మార్చుకున్నప్పుడు, తమ పేర్లపై సమాజంలో ఉన్న వ్యతిరేకత కారణంగా, ఇలా అనేక కారణాలతో పలువురు తమ పేర్లను మార్చుకుంటూ ఉంటారు.అయితే, పేరు మార్చుకోవడం అనేది ప్రాథమిక హక్కే అయినప్పటికీ, అది పరిమితులతో కూడిందని, దీనికోసం కచ్చితంగా చట్టపరమైన నిబంధనలకు కట్టుబడి ఉండాలని అలహాబాద్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనంలోని చీఫ్ జస్టిస్ అరుణ్ బన్సాలి, జస్టిస్ క్షితిజ్ శైలేంద్ర స్పష్టం చేసినట్లు లా ట్రెండ్ పేర్కొంది. దీనిలో సివిల్ కోర్టు డిక్లరేషన్ తప్పనిసరిగా కావాలని తెలిపింది.

తన పేరును షానవాజ్ నుంచి మొహమ్మద్ సమీర్‌రావుగా మార్చాలని కోరుతూ ఆ వ్యక్తి పిటిషన్ వేశారు.అయితే, అసలు చట్టబద్ధంగా పేరు మార్చుకోవాలంటే ఎలా..? ఏయే న్యాయ ప్రక్రియలను అనుసరించాలి..? రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ కింద పేరు మార్చుకునే వీలుంటుంది..? పేరు మార్చుకున్న తర్వాత ఎక్కడెక్కడ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది..?

పేరు మార్చుకోవడం ఎలా?

భారత్‌లో పేరు మార్చుకోవడానికి కచ్చితంగా న్యాయ, అధికారిక ప్రక్రియలను అనుసరించాలి.ముందుగా పేరు మార్చుకోవాలనుకోవడానికి కారణమేంటో చెప్పాల్సి ఉంటుంది.ప్రస్తుత పేరు, కొత్త పేరు, పేరు ఎందుకు మార్చుకోవాలనుకుంటున్నారు, ఇతర వివరాలు తెలుపుతూ న్యాయవాది సాయంతో స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్‌ను సిద్ధం చేసుకున్న తర్వాత, ఆ అఫిడవిట్‌ను నోటరీ చేయించుకోవాలి. ఇద్దరు సాక్షులతో సంతకం చేయించాలి. ఆ డాక్యుమెంట్‌పై అధికారిక స్టాంప్ ఉండాలని ఇండియా లా ఆఫీసెస్ డాట్ కామ్ పేర్కొంది.ప్రస్తుత పేరు, కొత్త పేరు, పేరు మార్పుకు గల కారణాలు తెలుపుతూ వార్తా పత్రికలో దరఖాస్తుదారు ప్రకటన ఇవ్వాల్సి ఉంటుంది.ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన డాక్యుమెంట్లు, న్యూస్‌పేపర్ క్లిపింగ్స్, అఫిడవిట్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లికేషన్‌కు పంపాలి. పేరు మార్చుకునేందుకు అవసరమయ్యే లీగల్ వెరిఫికేషన్‌కు గెజిట్ నోటిఫికేషన్ అదనపు లేయర్ లాంటిది.ఒకవేళ విదేశాల్లో నివసించే భారతీయులు పేరు మార్చుకోవాలంటే, సంబంధిత భారత రాయబార కార్యాలయం, ఇండియన్ హై కమిషన్ ధ్రువీకరించిన డీడ్‌ను పబ్లికేషన్ డిపార్ట్‌మెంట్‌కు పంపాలి.అలాగే, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లికేషన్ నిర్దేశించిన ప్రింటింగ్ వివరాలను కూడా ఒక తెల్లని కాగితంపై టైప్ చేసి, పాత పేరుతో సంతకం చేసి, రెండు సాక్షి సంతకాలను పెట్టించి, సాఫ్ట్ కాపీతో పాటు పంపించాలి.పేరు మార్పుకు ప్రింటింగ్ చార్జీలు కూడా చెల్లించాలి. మేజర్ లేదా ప్రభుత్వ ఉద్యోగి అయితే పేరు మార్పు కోసం రూ.1100 చెల్లించాలి. విదేశాల్లో నివసించే భారతీయులు అయితే రూ.3,500 చెల్లించాలి.దరఖాస్తుదారు పెట్టుకున్న అప్లికేషన్‌తో అధికారి సంతృప్తి చెందితే, అధికారిక రికార్డులలో కొత్త పేరుతో ఆ వ్యక్తి పేరును రికార్డు చేస్తారు. గెజిట్ నోటిఫికేషన్ సాయంతో ఆ వ్యక్తి తన కొత్త పేరును ప్రభుత్వం జారీ చేసిన అధికారిక డాక్యుమెంట్లలో అప్‌డేట్ చేసుకోవచ్చు.అయితే, పేరు మార్చుకోవాలనుకునే వ్యక్తి మైనర్ అయితే, తల్లిదండ్రులు అఫిడవిట్ చేయించి, ఈ న్యాయ ప్రక్రియను పూర్తి చేయాలి.

**పేరు మార్పుకు కావాల్సిన పత్రాలు**

**అప్లికేషన్ ఫామ్**

**రెండు ఇటీవల పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫ్‌లు**

**గెజిటెడ్ ఆఫీసర్ జారీ చేసిన పౌరసత్వ పత్రం**

**పేరు ఎందుకు మార్చుకోవాలనుకుంటున్నారో తెలుపుతూ అఫిడవిట్**

**గెజిటెడ్ ఆఫీసర్ సంతకంతో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకున్న సర్టిఫికేట్లు**

**గత ఐదేళ్లలో తనపై ఎలాంటి కేసులు లేవని తెలుపుతూ ఇచ్చే పోలీసు సర్టిఫికేట్**

**ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ వంటివి సమర్పించాలి.**

**పేరు మార్పును ఎక్కడెక్కడ అప్‌డేట్ చేసుకోవాలి?**

**ఒకసారి పేరు మార్చుకున్న తర్వాత వెంటనే పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు పాస్‌బుక్ వంటి కీలక డాక్యుమెంట్లలో కొత్త పేరును అప్‌డేట్ చేసుకోవాలి.ఈ అన్ని డాక్యుమెంట్లలో పేరును అప్‌డేట్ చేసుకోవడం మీ వ్యక్తిగత, వృత్తి జీవితానికి అత్యంత కీలకం.**

**1. ఎలాంటి ఇబ్బందులు వస్తాయి? పేరు మార్పు ప్రక్రియలో ఎలాంటి నిబంధనలు, ఇబ్బందులు ఎదురవుతాయి?**

పేరు మార్చుకునేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా, కొత్త పేరును అధికారికంగా గుర్తించేందుకు అవసరమైన ధృవపత్రాలు సేకరించాలి. గెజిట్ నోటిఫికేషన్, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా, విద్యా ధృవ పత్రాలు, ఆస్తి పత్రాలు మొదలైన వాటిని నవీకరించాలి.కొన్ని సందర్భాల్లో, పేరు మార్పు ప్రక్రియ సమయంలో అనుమానాస్పద లావాదేవీలతో సంబంధముందని భావించి పోలీస్ వెరిఫికేషన్ కూడా కావొచ్చు.పాత పేరుతో ఉన్న ఒప్పందాలు, బ్యాంక్ రుణాలు, లీగల్ కేసులు ఉంటే, వాటిని అప్‌డేట్ చేయడం అవసరం.ఇతర డాక్యుమెంట్స్ మారడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుంది. నోటరీ అఫిడవిట్, వార్తాపత్రికలో ప్రకటన వంటి నిబంధనలు పాటించాలి.కొన్ని ప్రభుత్వ విభాగాలు పేరుమార్పును వెంటనే అంగీకరించకపోవచ్చు, ఎటువంటి సందేహాలు లేకుండా సరైన ఆధారాలు సమర్పించాల్సి వస్తుంది.

**2. దరఖాస్తును ఎప్పుడు తిరస్కరిస్తారు?**

పేరు మార్పు దరఖాస్తు కొన్ని కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది. సమర్పించిన పత్రాలలో తప్పులు, అస్పష్టతలు లేదా సరైన ఆధారాలు లేకపోతే అభ్యర్థన తిరస్కరిస్తారు.నోటరీ అఫిడవిట్, గెజిట్ నోటిఫికేషన్ లేదా వార్తాపత్రిక ప్రకటన లేకపోతే అనుమతించరు.న్యాయపరమైన సమస్యలు, బ్యాంకు రుణాలు, క్రిమినల్ కేసులు లేదా ఇతర లీగల్ ఇష్యూలు ఉన్నప్పుడు అప్లికేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశముంది.ప్రభుత్వ నియమాలు, విధానాలకు విరుద్ధంగా ఉంటే లేదా మార్పు అనుమతించని పేరును అభ్యర్థిస్తే కూడా దరఖాస్తును అంగీకరించరు.అదనపు పరిశీలన అవసరమైన సందర్భాల్లో సరైన సమాధానాలు లేకపోతే తిరస్కరణకు గురవుతుంది.

**3. పేరు మళ్లీ మార్చుకోవచ్చా?**

ఒకసారి చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత, అవసరమైతే మళ్లీ పేరు మార్చుకోవచ్చు. అయితే, ఇది మొదటిసారి మార్చుకున్న దానికంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన ప్రక్రియ అవుతుంది.పునఃమార్పు కోసం గెజిట్ నోటిఫికేషన్, నోటరీ అఫిడవిట్, వార్తాపత్రిక ప్రకటన మళ్లీ ఇవ్వాలి. పేరు వరుసగా మార్చుకోవడంపై అధికారులు అనుమానం వ్యక్తం చేసే అవకాశముంది. అందుకే సరైన కారణాలు చూపించాలి.బ్యాంకింగ్, ఆస్తి, విద్య, పాస్‌పోర్ట్ సంబంధిత వ్యవహారాల్లో ముందుగా మార్పును అంగీకరించడంలో కొన్ని పరిమితులు ఉండొచ్చు. గత మార్పుల గురించి పూర్తి వివరాలతో సరైన ఆధారాలు సమర్పిస్తే మళ్లీ పేరు మార్చుకోవచ్చు.

**4. పేరు అప్‌డేట్‌కు టైమ్ లిమిట్ ఉంటుందా?**

గెజిట్‌లో పేరు మార్చుకున్న తర్వాత విద్యా సర్టిఫికేట్లలో పేరు అప్‌డేట్ చేసుకోవడానికి అధికారికంగా ప్రత్యేకమైన టైమ్ లిమిట్ అనేది లేదని సాధారణంగా భావిస్తారు.అయితే, ప్రతి విద్యా బోర్డు లేదా యూనివర్శిటీ తమ విధానాల ప్రకారం మార్పు దరఖాస్తులకు గడువును నిర్ణయించే అవకాశం ఉంది.కొన్ని సంస్థలు పరీక్ష పూర్తయిన కొన్ని సంవత్సరాల లోపల మాత్రమే పేరు మార్పును అనుమతిస్తాయి, మరికొన్ని మాత్రం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇస్తాయి.మార్పు కోసం గెజిట్ నోటిఫికేషన్, నోటరీ అఫిడవిట్, పాత, కొత్త పేరు ఆధారాలతో పాటు విద్యా సంస్థ నిర్దేశించిన ఫీజు చెల్లించాలి.నిర్దిష్ట సమయం ఉన్నదో లేదో తెలుసుకోవడానికి సంబంధిత బోర్డు లేదా యూనివర్శిటీ అధికారిక నిబంధనలను పరిశీలించడం మంచిది.

**5. సివిల్ కోర్టు డిక్లరేషన్ ఎప్పుడు అవసరం ?**

సివిల్ కోర్టు డిక్లరేషన్ ప్రధానంగా ఏదైనా హక్కు లేదా హోదా నిర్ధరణ అవసరమైనప్పుడు అవసరం పడుతుంది.ప్రత్యేకంగా, పేరు మార్పు లేదా సంతానం గుర్తింపు వంటి లీగల్ అంశాలలో అధికారిక ధృవీకరణ అవసరమైనప్పుడు దీనిని కోరవచ్చు.ఆస్తి హక్కుల వివాదాలు, వారసత్వ హక్కులు, ఒప్పంద చట్టబద్ధతను నిర్ధారించుకోవడం, లేదా రికార్డులలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయించుకోవడానికి కూడా కోర్టు డిక్లరేషన్ తీసుకోవాల్సి వస్తుంది.కొన్ని సందర్భాల్లో, ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలు పేరు మార్పు లేదా ఇతర హక్కుల నిర్ధరణకు గెజిట్ నోటిఫికేషన్‌తో పాటు కోర్టు డిక్లరేషన్ కూడా తప్పనిసరిగా కోరవచ్చు.అప్లికేషన్ తిరస్కరణ లేదా లీగల్ సమస్యలు ఉన్నప్పుడు కోర్టు ద్వారా అధికారిక నిర్ధారణ పొందడం అవసరం అవుతుంది.

**6. రాజ్యాంగం ఏం చెబుతోంది?**

పేరు మార్చుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని న్యాయవాదులు చెబుతున్నారు.భారత రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 19(1)(ఏ), 21, 14 ప్రాథమిక హక్కుల కింద భారతీయ పౌరులు తమ పేరును మార్చుకోవచ్చని అలహాబాద్ సింగిల్ బెంచ్ ఇచ్చిన కోర్టు తీర్పులో పేర్కొంది.అయితే, అలహాబాద్ డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పులో మాత్రం ప్రాథమిక హక్కులకు కూడా పరిమితులు ఉన్నాయని తెలిపింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) వాక్ స్వాతంత్ర్యం, 21వ ఆర్టికల్ వ్యక్తిగత స్వేచ్ఛను, 14వ ఆర్టికల్ సమానత్వ హక్కును భారతీయ పౌరులకు అందిస్తాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 21 - 05 - 2025

# బాదం నూనె కొనే ముందు ఇవి తెలుసుకోండి.. లేకుంటే రిస్కులో పడుతారు..!



ఈ నూనెలో కొన్ని పదార్థాలు ఉంటాయి. అవి కొందరి చర్మానికి పడవు. ఈ నూనె రాసినప్పుడు చర్మం దురద పెట్టడం, ఎర్రగా అవ్వడం, వేడిగా అనిపించడం వంటి ఇబ్బందులు రావచ్చు. సున్నితమైన చర్మం లేదా అలర్జీలు ఉన్నవారికి ఇది అంత మంచిది కాదు. కాబట్టి బాదం నూనె వాడేటప్పుడు మీ చర్మం రకం ఏంటో తెలుసుకోని వాడడం చాలా ముఖ్యం. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి బాదం నూనె సరిగ్గా సెట్ అవ్వదు. ఈ నూనె వాడిన తర్వాత మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ముఖం మీద నూనె ఉండటం వల్ల మురికి పేరుకుపోయి ఇలాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆయిలీ చర్మం ఉన్నవారు ఈ నూనె వాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి బాదం నూనెలోని పదార్థాలు పడవు, దీనివల్ల అలర్జీ వస్తుంది. అలర్జీ వస్తే ముఖం ఎర్రగా మారడం, దురదతో పాటు వాపు రావడం సాధారణంగా జరుగుతుంది. అలాంటప్పుడు వెంటనే నూనె వాడటం ఆపేయాలి. మొదట కొంచెం నూనెను చిన్న చోట రాసి పరీక్షించి చూడటం మంచిది. బాదం నూనె వాడితే కొందరి ముఖంపై ఉండే సహజమైన మెరుపు తగ్గిపోయినట్లు అనిపిస్తుంది. ముఖం కొంచెం జిడ్డుగా, బరువుగా అనిపించవచ్చు. ఇది ముఖం అందాన్ని తగ్గించి.. చర్మం చిరాకుగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఈ నూనెను ముఖంపై ఎక్కువగా రాయకూడదు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ నూనె రాసుకొని బయటికి వెళ్తే చర్మం మీద మచ్చలు, రంగు మారడం వంటివి జరగవచ్చు. దీనివల్ల చర్మం వేరేలా కనిపిస్తుంది. ఈ సమస్య రాకుండా ఎండలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

### గుర్తుంచుకోవాల్సిన విషయాలు

మీ చర్మం రకం తెలుసుకోండి.. మీకు బాదం నూనె సరిపోతుందా లేదా అని ముందుగా తెలుసుకోవాలి. సున్నితమైన లేదా ఆయిలీ చర్మం ఉన్నవారు డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మంచిది.

తక్కువగా వాడండి.. నూనెను కొద్దిగానే రాయాలి. ఎక్కువగా రాస్తే చెడు ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది.

అలర్జీ పరీక్ష.. కొత్తగా ఈ నూనె వాడే ముందు చేతిపై కొంచెం రాసి చూడండి. దురద లేదా ఎర్రదనం లేకపోతేనే వాడండి.

మంచి నూనెను ఎంచుకోండి.. మార్కెట్లో చాలా రకాల బాదం నూనెలు ఉంటాయి. వాటిలో మంచి నాణ్యత ఉన్న నూనెనే వాడాలి.

ఎండలో జాగ్రత్త.. నూనె రాసిన తర్వాత ఎండలో ఎక్కువగా తిరగకూడదు.

బాదం నూనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. కానీ అందరికీ ఇది సరిగ్గా పనిచేయకపోవచ్చు. మీ చర్మం రకానికి తగిన జాగ్రత్తలు తీసుకుని వాడితేనే బాదం నూనె మంచి ఫలితాలు ఇస్తుంది. ఎండ నుంచి రక్షణ తీసుకుంటూ తక్కువగా వాడితే మీ చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది.

# ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!



మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

# షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!




పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది.. అలాగే శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు రక్తాన్ని ఎక్కువగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల దయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర సరైన స్థాయిలో ఉంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మనం తేలికగా ఉంటాము. పచ్చళ్లలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలో హాని చేసే కణాలను (ఫ్రీ రాడికల్స్) ఎదుర్కొంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ వల్ల చాలా రకాల రోగాలు వస్తాయి. పచ్చళ్లను తరచుగా తినడం వల్ల క్యాన్సర్ లాంటి పెద్ద రోగాలు రాకుండా సహాయపడుతుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి పచ్చళ్లు చాలా అవసరం. పచ్చళ్లు తినడం వల్ల మన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంటే మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తి బలపడుతుంది. పచ్చళు ్ల తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి పచ్చళ్లు తినడం మన ఆరోగ్యానికి మంచిది. మన గుండెను బలంగా ఉంచడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. పచ్చళ్లలో ఉండే ప్రోబయోటిక్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యం బాగుంటే మనం సంతోషంగా ఉండగలుగుతాము. పచ్చళ్లలోని పోషకాల వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి.. మన శరీరం బలంగా మారుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. కొవ్వు తగ్గడం వల్ల బరువు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా పచ్చళ్లను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

# ఝాన్సీరాణి వారసత్వం అంటే ఇదేగా.. గర్భంతో ఉండి రెండేళ్ల కొడుకుతో కార్గిల్ యుద్ధంలో



ఇప్పుడు ఎక్కడ చూసినా ఆపరేషన్ సిందూర్ వార్తలే.. ఏ నోట విన్నా సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్‌ల గురించే .. అయితే అవసరం అయితే ఆడది యుద్ధం బెబ్బులిలా పోరాడుతుందని కార్గిల్ యుద్ధంలో కూడా ఓ మహిళా ఆర్మీ ఆఫీసర్ నిరూపించారు. ఇప్పుడు 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో దైర్య సాహసాలతో పోరాడిన మహిళా ఆర్మీ ఆఫీసర్ గురించిన ఒక కథ వైరల్ అవుతోంది. ఆ సమయంలో ఆ ఫీసర్ గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినా దేని గురించి చింతించకుండా.. దేశ రక్షణ కోసం సైన్యంతో ధైర్యంగా పోరాడింది. ఆమె స్ఫూర్తిదాయకమైన కథ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఆ మహిళా ఆఫీసర్ గురించి తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత సైన్యం బలం, పరాక్రమం గురించి చర్చ జరుగుతూనే ఉంది. అయితే, ఈ ఆపరేషన్ తర్వాత కల్నల్ సోఫియా ఖురేషి , వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది భారతీయులు మహిళలు ఇచ్చే ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది అంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షించడమే కాదు ప్రతి ఒక్కరూ వారిని ప్రేరణగా తీసుకొని, మహిళలు ఇలాగే ఉండాలని చెబుతున్నారు కూడా. ఇదిలా ఉండగా 999లో కార్గిల్ యుద్ధంలో పోరాడిన ఒక ధైర్యవంతురాలైన మహిళా సైనికాధికారి కథ వైరల్ మళ్ళీ తెరపైకి వచ్చింది. మహిళా ఆర్మీ ఆఫీసర్ యాషికా హత్వాల్ త్యాగి. యుద్ధ సమయంలో యాషికా గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినప్పటికీ కార్గిల్ యుద్ధంలో శత్రు సైన్యంతో ధైర్యంగా పోరాడారు. తను ఒక తల్లిని, గర్భవతిని అనేది పట్టించుకోలేదు . దేశ రక్షణ తన ప్రాధాన్యత అనుకున్నారు.

### గర్భవతిగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఆఫీసర్

**సూర్యునిపై శని వక్రదృష్టి ఈ5రాశుల వారికి 30రోజులు కష్టాలే కష్టాలు**

1999 లో జరిగిన కార్గిల్ యుద్ధం గురించి .. ఈ యుద్ధంలో ధైర్యంగా పోరాడి దేశానికి విజయం తెచ్చిన సైనికుల గురించి తలచుకుని నేటికీ గర్వ పడతారు. అయితే ఈ యుద్ధంలో పోరాడిన ఆర్మీ ఆఫీసర్స్ లో యాషికా హత్వాల్ త్యాగి అనే మహిళా సైనికాధికారి ఒకరు. ఇటీవల రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో.. యాషికా హత్వాల్ త్యాగి గర్భవతిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధంలో చేసిన కార్గిల్ యుద్ధం గురించి మాట్లాడారు. పాడ్‌కాస్ట్‌లో, యాషికా త్యాగి కార్గిల్ లో యుద్ధం చేయడనికి వెళ్తున్న సమయంలో తాను రెండు నెలల గర్భవతిని అని.. అప్పటికే రెండేళ్ళ చిన్నారి కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వీడియో బి7773 అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది.

**వీడియోను ఇక్కడ చూడండి:**

కార్గిల్ యుద్ధ సమయంలో యాశికా లేహ్ నుంచి సియాచిన్ హిమానీనదం వరకు లాజిస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించారు. 1999 మే నెలలో యుద్ధం ప్రారంభమవుతుందని తమకు అసలు తెలియదు. అయితే ఆ సమయంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి కారణంగా.. రెండేళ్ళ తన కొడుకును తన తోనే ఉంచుకోవలసి వచ్చింది. పిల్లవాడిని కమాండ్‌లో ఉంచడానికి అనుమతి కోసం కమాండింగ్ అధికారిని అడిగాను.. అధికారి అంగీకరించారు. అలా ఓవైపు చిన్నారి బాలుడి పెట్టుకుని మరీ యుద్ధంలో శత్రువులపై పోరాడినట్లు చెప్పిన యశికా గురించి తెల్సిన తర్వాత చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆర్మీ నుంచి రిటైర్ అయిన యాషికా త్యాగి మోటివేషనల్ స్పీకర్ , నాయకత్వ శిక్షకురాలిగా పనిచేస్తున్నారు.

# చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి బెస్ట్ రిజల్ట్ మీ సొంతం..



వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్కులు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

### చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

### ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట

**చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.**

చాక్లెట్ ,షుగర్ పేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.

### చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

# తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పుగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాధించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది.

### దంచి కొడుతున్న వానలు.. ఈదురు గాలులతో వడగండ్లు! ఆరెంజ్ అలర్ట్ జారీ

అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.

# ఈ జ్యూస్ తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!

నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూ కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు



తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

# మండే వేసవిలో ప్రయాణం కూల్..కూల్.. మెరుగైన ఏసీతో వచ్చే టాప్ కార్లు ఇవే..!












భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఎండల్లో ప్రయాణం అంటే పెద్ద ప్రహసనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌకర్యవంతమైన ప్రయాణానికి మండే వేసవిలో సమర్థవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు కలిగిన కార్లు ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా పట్టణాల్లో కార్లల్లో ప్రయాణించాలంటే సమర్థవంతమైన క్యాబిన్ కూలింగ్ అవసరం. వేడిని సులభంగా అధిగమించడానికి అత్యంత ప్రభావవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను అందించే భారతదేశంలోని ఐదు కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది. హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది.

2 / 5

హెరీండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హెరీండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హెరీండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హెరీండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

3 / 5

మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్).

4 / 5

టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు. టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు.

# అమెరికాకు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం మొదట మంగోలియాకు ఎందుకు వెళ్తుంది?




ఉత్తర అమెరికా, కెనడాకు ఎయిర్ ఇండియా విమానాలు మంగోలియా గగనతలాన్ని ఉపయోగిస్తున్నాయి. ఎయిర్ ఇండియా ప్రతి నెలా ఉత్తర అమెరికా, కెనడాకు దాదాపు 71 విమానాలను నడుపుతుంది. అదే సమయంలో ఢిల్లీ నుండి ఎగురుతున్న ఉత్తర అమెరికా, కెనడా విమానాలు సాంకేతిక మద్దతు కోసం కోల్‌కతా విమానాశ్రయంలో ఆగుతున్నాయి. ఎయిర్ ఇండియా ఈ మార్పు ఎందుకు చేసిందో తెలుసుకుందాం.

**భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తత ఒక పెద్ద కారణంగా మారింది:**

గతంలో ఈ ఎయిర్ ఇండియా విమానాలు పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించి తమ గమ్యస్థానాలకు చేరుకునేవి. కానీ ఇండో-పాక్ ఉద్రిక్తత తర్వాత మొదట పాకిస్తాన్ భారత విమానాల కోసం తన గగనతలాన్ని మూసివేసింది. తరువాత ఏప్రిల్ 30న భారతదేశం పాక్ ఎయిర్‌లైన్స్ కోసం తన గగనతలాన్ని మూసివేసింది. మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, రెండు దేశాలు తమ వైమానిక ప్రాంతాన్ని ఒకదానికొకటి తెరవలేదు.

**ఖర్చు తగ్గించడానికి ఈ మార్గం:**

పాకిస్తాన్ వైమానిక ప్రాంతం మూసివేసిన తర్వాత తన విమానాల ఖర్చును తగ్గించుకోవడానికి ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా, కెనడాకు తన విమానాల కోసం మంగోలియా మార్గాన్ని ఎంచుకుంది. ఉత్తర అమెరికాకు వెళ్లే కొన్ని విమానాలు ఇంధనం నింపడం కోసం కోల్‌కతాలో సాంకేతికంగా ఆగుతున్నాయి. దీని తరువాత ఈ విమానాలు 14 గంటలు గాల్లో నిరంతరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఉత్తర అమెరికా నగరాలను ఢిల్లీని కలిపే కొన్ని విమానాల కోసం మంగోలియన్ వైమానిక స్థలాన్ని ఉపయోగించడం, కోల్‌కతాలో సాంకేతిక స్టాప్ వంటివి ఎయిర్ ఇండియా ఎంచుకున్న ప్రత్యామ్నాయాలలో ఉన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా నగరాలకు 71 విమానాలను నడుపుతోంది, వాటిలో 54 విమానాలు రాజధాని ఢిల్లీ నుండి వెళ్తున్నాయి. మిగిలిన విమానాలు ఇతర నగరాల నుండి వెళ్తున్నాయి. ఈ విమానాలు ఉత్తర అమెరికాలోని చికాగో, న్యూయార్క్, వాషింగ్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, న్యూవార్క్, కెనడాలోని టొరంటో, వాంకోవర్‌లకు వెళ్తాయి.

**విమాన సిబ్బంది ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరు:**


విమాన సిబ్బంది నిరంతరం ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరని ఏవియేషన్ రెగ్యులేటర్ చెబుతోంది. అందుకే ఉత్తర అమెరికా, కెనడాకు విమానాలను రెండు సెట్ల సిబ్బంది తగ్గిస్తున్నారు. నిజానికి, ఎయిర్ ఇండియా విమానాలు 14 గంటలు నిరంతరం ఎగురుతూ ఉంటాయి. ఎందుకంటే అవి మధ్యలో ఆగితే, ఇంధనం, ల్యాండింగ్ ఛార్జీలను విడిగా చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల ఎయిర్ ఇండియా విమానాల ఖర్చు పెరుగుతుంది.

# పాకిస్థాన్ జెండాలు.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు కేంద్ర ప్రభుత్వ నోటీసులు!





కేంద్ర వినియోగదారుల సంరక్షణ అధికార సంస్థ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు నోటీసులు జారీ చేసింది. పాకిస్తాన్ జెండాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఆదేశించింది. పాకిస్తాన్‌తో ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. జాతీయ భావాలకు విరుద్ధంగా ఉన్న వస్తువులను తొలగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరింది. పాకిస్తానీ జెండాలు, పాక్ సంబంధిత వస్తువుల అమ్మకాలపై అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ ఇండియా, ఎట్సీ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ బుధవారం నోటీసులు జారీ చేసింది. అటువంటి వస్తువులు ఉంటే వెబ్‌సైట్ నుంచి వెంటనే తొలగించి, జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దీనికి సంబంధించిన ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన తరువాత పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల పెరిగిన విషయం తెలిసిందే. ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7 తెల్లవారుజామున పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. ఈ ఆపరేషన్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అంతకుముందు భారతదేశంలో పనిచేస్తున్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, ఇతర వస్తువుల అమ్మకాలను నిషేధించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలను కోరింది. భారతదేశం ప్రత్యర్థిపై 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినప్పటికీ, పాకిస్తాన్ జెండాలు, వస్తువులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా చేయవచ్చని పరిశ్రమ కేంద్ర మంత్రికి రాసిన లేఖలో రాసింది. మన జాతీయ భావాలు, సార్వభౌమాధికారం మూలాన్ని తాకే విషయంపై నా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయడానికి ఈ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, లోగో ఉన్న మగ్గులు, టీ-షర్టులు బహిరంగంగా అమ్ముడవుతున్నాయని వెలుగులోకి వచ్చింది అని జాతీయ అధ్యక్షుడు భారతీయ మంత్రి గోయల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మన సాహసోపేతమైన సాయుధ దళాలు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఆపరేషన్ సిందూర్‌లో చురుకుగా నిమగ్నమై ఉన్నప్పటికీ ఈ ఆందోళనకరమైన పరిస్థితి బయటపడుతుంది అని ఆయన అన్నారు. మన దేశాన్ని కాపాడుకోవడానికి మన సైనికులు అసమానమైన ధైర్యం, త్యాగాలను ప్రదర్శిస్తున్న సమయంలో శత్రు దేశాన్ని సూచించే వస్తువులను అమ్మడం అసహ్యకరమైనది మాత్రమే కాదు, పూర్తిగా ఆమోదయోగ్యం కాదని ఆ సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తానీ జెండాలు, లోగోలు, ఇతర సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఈ-కామర్స్ సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

# పాకిస్థాన్ కంటే మా దేశంలోని రెండు రాష్ట్రాల అధికం! మీకెందుకు రా మాతో యుద్ధం..?




పాకిస్తాన్ ఆర్థిక వృద్ధి నానాటికీ క్షిణించిపోతోంది. 1958 నుండి ఇప్పటి వరకు ఐఎంఎఫ్(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ఏకంగా 24వ బెయిల్ అవుట్లు ఇచ్చింది. అయినా కూడా పాకిస్థాన్ సరైన ఆర్థిక వృద్ధిని సాధించలేకపోతుంది. వాళ్ల ఆర్థిక పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. ఇండియాతో యుద్ధానికి దిగుతాం అని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నవ్వులపాలవుతోంది. నిజాలు మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ ఏ కొసానా కూడా ఇండియాకు పోటీ కానేకాదు. ఇండియాతో ఎందుకు కనీసం ఇండియాలో భాగమై ఓ రెండు రాష్ట్రాలతో కూడా పాకిస్తాన్ పోటీ పడలేకపోతోంది. పాకిస్థాన్ జీడీపీ(గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) కంటే కూడా ఇండియాలోని మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ అధికం. ఐఎంఎఫ్ తాజా డేటా ప్రకారం.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ 2.6 శాతం వృద్ధి చెందింది, దాని జీడీపీ సుమారు 373.08 బిలియన్ డాలర్లుగా ఉంది. రాజకీయ అస్థిరత, అధిక ద్రవ్యోల్బణం, పేలవమైన చెల్లింపుల బ్యాలెన్స్ వంటి పునరావృత సమస్యలు పాకిస్తాన్ వృద్ధిని తగ్గిస్తూనే ఉన్నాయి. అదే క్రమంలో భారతదేశ జీడీపీ దూసుకుపోయింది. పాకిస్తాన్ వృద్ధి కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ వృద్ధిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఇండియా ఒకటి. 2025 నాటికి భారతదేశ వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతం వద్ద ఉంది. ప్రస్తుత ధరల వద్ద దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లను అధిగమించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. భారతదేశంలో కీలక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ కూడా ఇప్పుడు పాకిస్తాన్ జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (%+ూణూ%) రూ. 42.67 లక్షల కోట్లు, తమిళనాడు %+ూణూ% రూ.31.55 లక్షల కోట్లు. మహారాష్ట్ర, తమిళనాడు రెండూ కూడా భారీ పారిశ్రామికీకరణతో దేశంలో కీలకమైన పారిశ్రామిక, ఆటోమోటివ్ కేంద్రాలుగా ఉన్నాయి. కాగా పాకిస్థాన్ ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ రక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తూనే ఉంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌ను 16.4 శాతం పెంచి 7.37 బిలియన్ డాలర్లు(సుమారుగా రూ. 60,655 కోట్లు) కేటాయించింది. ఇండియా 2026 ఆర్థిక ఏడాదికి గాను రక్షణ కోసం 81.72 బిలియన్ డాలర్లు (రూ. 6.72,556 కోట్లు) కేటాయించింది. ఇది గత సంవత్సరం కంటే 4.7 శాతం ఎక్కువ. ఇలా పాకిస్థాన్ జీడీపీ కంటే మన దేశంలో రెండు రాష్ట్రాల జీడీపీ అధికంగా ఉండటంతో మాతో మీకెందుకు యుద్ధం అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పాకిస్థాన్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# లివర్ సమస్యతో బాధపడుతున్నారా? అయితే పతంజలి అందించే ఈ దివ్య ఔషధాలు వాడండి చాలు!




అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా కొవ్వు కాలేయం వంటి సమస్యలు వస్తాయి. పతంజలి వంటి ఆయుర్వేద సంస్థలు కొవ్వు కాలేయం నివారణకు మరియు చికిత్సకు అనేక మందులను అందిస్తున్నాయి. లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ్ వంటి మందులు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ముఖ్యం. క్రమ పద్ధతిలో లేని జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రకాల కాలేయ సమస్యలు సంభవిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. కొవ్వు కాలేయం అనేది చెడు ఆహారపు అలవాట్ల వల్ల కలిగే వ్యాధి. ఇది కాకుండా ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించడం వల్ల కూడా వస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య పెరిగితే లివర్ సిర్రోసిస్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఆయుర్వేద మందులు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పతంజలిలో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక మందులు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో కొవ్వు కాలేయ సమస్య చాలా వేగంగా పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ రావడానికి ప్రధాన కారణం మారిన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు మాత్రమే కాదు. వ్యాయామం చేయకపోవడం వల్ల కూడా కొవ్వు కాలేయం ఏర్పడుతుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వ్యాయామం చాలా ముఖ్యం. మీకు ఇంకా ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే, దాని కోసం మీరు కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవచ్చు. వీటిలో ఆయుర్వేద మందుల వినియోగం కూడా ఉంది. అవసరాన్ని బట్టి ఆయుర్వేద మందులు తీసుకుంటే వాటికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పతంజలి మార్కెట్లో అనేక మందులను తయారు చేసింది. ఈ మందులలో కొన్నింటిని ఉపయోగించడం ద్వారా, కాలేయ ఆరోగ్యం క్షీణించకుండా నిరోధించవచ్చు.

**కాలేయ వ్యాధికి పతంజలి మందులు ఏమిటి?**

హరిద్వార్‌లోని పతంజలి పరిశోధనా సంస్థ నిర్వహించిన పరిశోధనలో పతంజలి లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ్, బెల్ మురబ్బా కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని వెల్లడైంది. ఇది కాకుండా, మీరు దివ్య గోధన్ అర్బ దివ్య పునర్నవరిష్ట కూడా తీసుకోవచ్చు. దివ్య లివ్ అమృత్ టాబ్లెట్ (%ణఱజఖ్రు ూఱజ ూాఏత్‌ ఖుఎశ్రీవ్%) కొవ్వు కాలేయంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వీటితో పాటు, గోరింటాకు రసం, బెర్రీలు కూడా కాలేయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**వైద్యుని పర్యవేక్షణలో మందులు తీసుకోండి**

లివర్ ఫ్యాటీ లివర్, తీవ్రమైన కాలేయ వ్యాధి విషయంలో కూడా లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య సర్వకల్ప్ క్వాత్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఫ్యాటీ లివర్ రెండవ దశకు చేరుకుంటే, వైద్యుడి పర్యవేక్షణలో మందులు తీసుకోవడం మంచిది. మందుల మోతాదు, సమయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇది వీలైనంత త్వరగా ఉపశమనం అందిస్తుంది. మీ వ్యాధిని బట్టి వైద్యుడు మందులను ఎంపిక చేసుకుంటాడు, వాటిని నిర్ణీత కాలం పాటు తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు. అనేక తీవ్రమైన కాలేయ వ్యాధులకు ఆయుర్వేద మందులతో చికిత్స కూడా సాధ్యమే.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ మూడు శాతం పెంచే అవకాశం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మార్చిలో డీఏను 2 శాతం పెంచింది. ఈ పెంపు జనవరి 1, 2025 నుంచి అమల్లోకి వచ్చింది, దీని వల్ల కోటి మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందారు. ఈ సవరణతో డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. దీని వల్ల ప్రభుత్వ ఉద్యోగుల జీతం పెరిగింది. మునుపటి డీఏ పెంపు జూలై 2024లో చేశారు. ఆ సమయంలో దీనిని 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు జూలై-డిసెంబర్ 2025 కాలానికి తదుపరి డీఏ పెంపు నవీకరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఇది 7వ వేతన సంఘం కింద షెడ్యూల్ చేసిన చివరి డీఏ భత్యం పెంపు అవుతుంది. ఇది అక్టోబర్/నవంబర్ నాటికి ప్రకటిస్తారని భావిస్తున్నారు. డీఏ పెంపును సంవత్సరానికి రెండుసార్లు ప్రకటిస్తారు %-% మార్చి/ఏప్రిల్‌లో ఒకసారి, అక్టోబర్/నవంబర్‌లో రెండవసారి ప్రకటిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖ పరిధిలోని లేబర్ బ్యూరో మార్చి 2025 సంవత్సరానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ డేటాను విడుదల చేసింది. ఈ డేటాలో డీఏ పెంపుపై కొత్త ఆశలు కల్పించారు. మార్చిలో సీపీఐడబ్ల్యూ సూచిక 0.2 పాయింట్లు పెరిగి 143.0కి చేరుకుంది. సీపీఐడబ్ల్యూ సూచిక అంటే పారిశ్రామిక కార్మికుల వినియోగదారుల ధరల సూచిక. ఇది భారతదేశంలోని పారిశ్రామిక కార్మికుల ద్రవ్యోల్బణాన్ని ప్రత్యేకంగా వస్తువులు, సేవల బుట్ట ధరలలో మార్పులను ట్రాక్ చేయడం ద్వారా కొలుస్తుంది. డీఏ పెంపు గణన సీపీఐడబ్ల్యూ డేటాతో ముడిపడి ఉన్నందున ఇది సానుకూల సంకేతమని నిపుణులు చెబుతున్నారు. ఏడో వేతన కమిషన్ కింద 12 నెలల సీపీఐడబ్ల్యూ సగటును తీసుకొని డీఏ / డీఆర్ పెంపును లెక్కిస్తారు. గతంలో అంటే నవంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు ఏఐ సీపీఐడబ్ల్యూ ఆధారంగా ద్రవ్యోల్బణం సంఖ్యలలో నిరంతర తగ్గుదల కనిపించింది. ఇప్పుడు ట్రెండ్ మారినందున, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సీపీఐడబ్ల్యూ ఆధారంగా మంచి డీఏ పెంపును పొందుతారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**డీఏ పెంపు ఎంత?**

మార్చి 2025 వరకు సగటు ఆధారంగా, అంచనా వేసిన డీఏ 57.06 శాతానికి చేరుకుంది. సీపీఐడబ్ల్యూ గణాంకాలు ఏప్రిల్, మే, జూన్ 2025లో స్థిరంగా ఉంటే లేదా కొద్దిగా పెరిగితే ఈ సగటు 57.86 శాతానికి పెరగవచ్చు. సాధారణంగా డీఏ పెంపు శాతం సమీప పూర్ణ సంఖ్యకు రౌండ్ చేస్తారు. కాబట్టి సగటు 57.50% మించితే డీఏ 58 శాతానికి పెరగవచ్చు. అది 57.50% కంటే తక్కువగా ఉంటే డీఏ 57 శాతం వద్దనే ఉండవచ్చు. అంటే జూలై 2025లో డీఏ లో 2% లేదా 3% పెరుగుదల ఉండవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అమెరికా వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఒప్పుకుంది డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వాణిజ్య ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉక్కు, అల్యూమినియం వాటి ఉత్పన్న ఉత్పత్తులపై అమెరికా విధించే భద్రతా సుంకాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఖ్యమైన చర్యలో అమెరికాకు మంజూరు చేసిన వాణిజ్య రాయితీలను నిలిపివేయాలనే ఉద్దేశ్యాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వాణిజ్య సంస్థ‌కి తెలియజేసింది. ప్రతిపాదిత రాయితీల సస్పెన్షన్ ఎంపిక చేసిన %ఖూ% ఉత్పత్తులపై సుంకాలను పెంచే రూపంలో ఉండవచ్చు. ఇండియా ఇంకా ఆ వస్తువుల జాబితా వెల్లడించనప్పటికీ, 2019లో ఇదే విధమైన చర్యలో బాదం, యాపిల్స్ నుండి రసాయనాల వరకు 28 ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది.

## జియో నుంచి రెండు అద్భుతమైన ప్లాన్స్.. ఏడాది వ్యాలిడిటీ.. నెలకు కేవలం రూ.155




ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచిత కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే.. జియో తన కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ ప్లాన్లు డేటా అవసరం లేకుండా కాల్స్, మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం రూపొందించింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ ప్లాన్లు ప్రారంభించింది. దీనిలో అన్ని టెలికాం కంపెనీలు చౌక కాల్స్, లతో రీఛార్జ్‌లను అందించాలని కోరాయి.

**మొదటి ప్లాన్: రూ. 458:**

ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఇందులో అపరిమిత వాయిస్ కాలింగ్, 1000 ఉచిత ఉన్నాయి. దీనితో పాటు, వినియోగదారులు వంటి వీడియో యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందుతారు. డేటా అవసరం లేకుండా కాల్స్ చేయడం, పంపడం మాత్రమే ఇష్టపడే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనితో పాటు, ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌లోనైనా ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు 5 రూపాయలు.

**రెండవ ప్లాన్ రూ. 1958**

ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచితలను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే రీఛార్జ్ చేసుకోవాలనుకోని వారికి ఈ ప్లాన్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ఏడాది పొడవునా కాల్స్, మెసేజ్‌ల టెన్షన్‌ను తొలగిస్తుంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు రూ.5, అంటే నెలకు రూ.155. ఈ కొత్త ప్లాన్‌లతో పాటు, జియో తన పాత రూ.479, రూ.1899 ప్లాన్‌లను నిలిపివేసింది. రూ.479 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో 6% డేటాను అందించగా, రూ.1899 ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో 24% డేటాను అందించింది.

**ఈ ప్రణాళిక ఎవరికి పని చేస్తుంది?**

జియో ఈ కొత్త వాయిస్-ఓన్లీ ప్లాన్‌లు మొబైల్‌ను మాట్లాడటానికి, పంపడానికి మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం. ఇది తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. తరచుగా రీఛార్జ్ చేసుకునే ఇబ్బంది నుండి వారికి ఉపశమనం కలిగిస్తుంది. ఈ ప్రణాళికలు సీనియర్ సిటిజన్లు, సాధారణ వినియోగదారులు, ఫీచర్ ఫోన్ వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి.

## అమ్మకానికి భూములు.. రూ.1,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం




న్యూఢిల్లీ/ముంబై, మే 15 : పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ టెలికం సంస్థలు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్), మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (ఎంటీఎన్ఎల్) స్థిరీకరణకు.. వాటి భూములను అమ్మే దిశగా కేంద్ర ప్రభుత్వం వెళ్తున్నది. ఇందులో భాగంగానే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దాదాపు రూ.1,000 కోట్ల విలువైన భూములను విక్రయించాలని చూస్తున్నట్టు సంబంధిత అధికారి ఒకరు చెప్తున్నారు. తద్వారా ఆయా సంస్థల రుణ భారాన్ని తగ్గించవచ్చని, వాటి ద్రవ్యలభ్యతను కూడా పెంచవచ్చని అంటున్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల శాఖ (డీపీఈ) భూములను గుర్తించగా.. వీటిని వీలైతే అమ్మడమో లేదా లీజుకు ఇవ్వడమో చేసే ఆలోచనలో మోదీ సర్కారు ఉన్నది. కాగా, బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌కు దేశంలోని ప్రధాన నగరాల్లో భూములుండగా.. 2-3 చోట్ల భూములను అమ్మకానికి తీసుకురాబోతున్నారు. ఈ ఏడాదిలోనే వీటిని అమ్మవచ్చని, రూ.1,000 కోట్లు రావచ్చని అంచనా.

### సర్కారీ వైఫల్యం

ప్రభుత్వ సంస్థలే అయినప్పటికీ మార్కెట్‌లో ప్రైవేట్ రంగ కంపెనీలతో పోటీపడలేక బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ చతికిలపడ్డాయి. అయితే ఇందుకు కారణం కేంద్ర ప్రభుత్వ పెద్దలేనన్న విమర్శలు ఆయా సంస్థల ఉద్యోగ సంఘాలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా స్పెక్ట్రం కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలాచాలా నష్టపర్చిందన్న వాదనలున్నాయి. దీంతో ఏండ్ల తరబడి నెట్‌వర్క్‌ను విస్తరించలేక, సిగ్నలింగ్ లోపాలతో సబ్‌స్క్రైబర్లు దూరమైపోతున్నారు. మరోవైపు ఆదాయం లేక, నిర్వహణ భారమై అప్పుల ఊబిలో కూరుకుపోయాయని చెప్తున్నారు. రుణ చెల్లింపుల్లో ఎంటీఎన్ఎల్ విఫలమవుతుండటంతో రుణదాతల (బ్యాంకర్లు)తో క్యాబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం సమావేశమవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

గత ఏడాది నవంబర్ నాటికి బీఎస్ఎన్ఎల్ రుణ భారం రూ.23,297 కోట్లు.

ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.33,000 కోట్లు దాటిన ఎంటీఎన్ఎల్ మొత్తం అప్పులు.

బ్యాంకులకు రూ.8,346 కోట్లను చెల్లించడంలో విఫలమైన ఎంటీఎన్ఎల్.

## స్టన్నింగ్ లుక్స్‌తో కిర్రాక్ ఫీచర్స్‌తో నయా బైక్స్.. ఫీచర్స్ తెలిస్తే మైండ్ బ్లాంక్







భారతదేశంలో యువత బైక్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలకు తగ్గతున్న ప్రజారవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ బైక్ ఉండడం పరిపాటిగా మారింది. అలాగే ఈ బైక్స్ మైలేజ్‌తో పాటు సూపర్ లుక్స్‌తో ఉండాలని కొనుగోలుదారులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 125 సీసీ వెర్షన్‌లో భారత్‌లో అందుబాటులో ఉన్న టాప్ బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

2 / 5



బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది.

3 / 5

బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ,



11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది.

4 / 5

టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

## ఇందులో నెలకు రూ.5000 ఇన్వెస్ట్ చేస్తే కోటి రూపాయలు!

ప్రతి ఒక్కరికి లక్షాధికారి కావాలనే కోరిక ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని మార్గాల ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. కొన్నింటిలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే మంచి రాబడి పొందవచ్చంటున్నారు నిపుణులు. అది చాలా చిన్న మొత్తం అయినప్పటికీ, అది కూడా ప్రతి నెలా మీరు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇప్పుడు మీరు లక్షాధికారి ఎలా అవుతారో మరింత తెలుసుకుందాం. ప్రతి వ్యక్తి తమ నెలవారీ ఆదాయంలో కొంత భాగాన్ని ఆదా చేసి మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టాలి. మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవచ్చు. మీరు మంచి లాభాలను కూడా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ప్రజలకు అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది పోస్ట్ ఆఫీస్ పథకాలలో పెట్టుబడి పెడితే, చాలామంది బ్యాంక్ లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్ %ూఞూ%లలో పెట్టుబడి పెట్టడం ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

**మ్యూచువల్ ఫండ్లలో %ూఞూ% పెట్టుబడికి మంచి ఎంపిక.**

ఈ రోజుల్లో చాలా మంది మ్యూచువల్ ఫండ్ లలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారు. మరోవైపు మీరు చాలా కాలం పాటు మ్యూచువల్ ఫండ్ క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు కోట్ల రూపాయల నిధులను కూడబెట్టుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాలిక పెట్టుబడి సిప్ ద్వారా గరిష్టంగా 12 శాతం రాబడిని పొందవచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ పథకం. అటువంటి సందర్భంలో మార్కెట్‌ను బట్టి రాబడి కూడా హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

**5000 సిప్‌తో కోటి రూపాయలు:**

మీరు మ్యూచువల్ ఫండ్ నెలకు రూ. 5000 దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెడితే, మీరు రూ. 1 కోటి వరకు నిధిని కూడబెట్టుకోవచ్చు. దీని కోసం, మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టాలి. మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5,000 పెట్టుబడి పెడితే మీరు మొత్తం రూ. 16,20,000 పెట్టుబడి పెడతారు. 12 శాతం రేటుతో మీరు 27 సంవత్సరాల తర్వాత మొత్తం రూ. 1,08,11,565 నిధిని అందుకుంటారు. దీనిలో మీకు మొత్తం రూ. 91,91,565 లాభం లభిస్తుంది టాప్-అప్ సాధారణ కంటే భిన్నంగా ఉంటుంది. టాప్-అప్ ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం వల్ల ఎక్కువ లాభాలు వస్తాయి. నిజానికి, టాప్-



అప్ %ూఞూ%లో మీరు ప్రతి నెలా మీ 10 శాతం పెంచాలి.

**మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?**

మీరు వరుసగా 20 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 10,000 పెట్టుబడి పెడితే, మీరు మొత్తం రూ. 24 లక్షలు పెట్టుబడి పెడతారు. మీరు 12 శాతం రాబడిని పొందితే 20 సంవత్సరాల తర్వాత మీకు మొత్తం రూ. 99.91 లక్షలు లభిస్తాయి. దీనిలో మీకు రూ. 75.91 లక్షల లాభం లభిస్తుంది.

## ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..



వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో నైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

## మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్‌ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్‌కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

**మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?**

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. ..డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.
3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.
4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.
5. ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు తెలుస్తుంది.




**కోడ్‌తో తనిఖీ చేయాలా?**

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్‌లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్‌ను స్కాన్ చేయండి.
3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు